# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 228 | జూన్ 18, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


# ఛత్తీస్ గఢ్ విద్యుత్తుతో రూ.6 వేల కోట్ల కుపైగా నష్టం

హైదరాబాద్ : ఛత్తీస్ గడ్ విద్యుత్తుతో తెలంగాణ విద్యుత్తు సంస్థలు అంచనాలకు మించినంత నష్టపోయాయి. ఒప్పందం ప్రకారం ఒక్క యూనిట్ ధర రూ.3.90 మాత్రమే అని చెబుతున్నప్పటికీ ఈ విద్యుత్తు కొనుగోలుతో రాష్ట్ర విద్యుత్తు సంస్థల నడ్డి విరిగినంత పనైంది. ఛత్తీస్ గడ్ నుంచి ఇప్పటివరకు మనం కొన్న విద్యుత్తు 17996 మిలియన్ యూనిట్లు. ఇప్పటివరకు చేసిన చెల్లింపులు రూ.7719 కోట్లు. ఛత్తీస్? గడ్ కు చెల్లించాల్సిన బకాయిలు రూ.1081 కోట్లు. ట్రాన్స్? మిషన్? లైన్ ఛార్జీలు రూ.1362 కోట్లు. ఇవన్నీ లెక్కిస్తే ఒక్కో యూనిట్ ఖర్చు రూ.5.64 ఖర్చయింది. ఈ లెక్కన చెప్పుకున్న రేటు కంటే వడ్డించిన ఛార్జీలతో దాదాపు రూ.3110 కోట్లు అదనపు భారం పడినట్లయింది.

బకాయిల విషయంలోనూ రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఇంకా తేలలేదు. కేవలం రూ.1081 కోట్ల బకాయిలున్నట్లు తెలంగాణ చెబుతోంది. రూ.1715 కోట్లు బకాయిలున్నట్లు ఛత్తీస్ గఢ్ విద్యుత్తు సంస్థలు లెక్క చూపుతున్నాయి. బకాయిల వివాదంపై ఛత్తీస్? గఢ్? ఎలక్ట్రిసిటీ అప్పీలేట్? ట్రిబ్యునల్? కు ఫిర్యాదు చేసింది. ఛత్తీస్ గఢ్ విద్యుత్తు 2017 చివరి నుంచి అందుబాటులోకి వచ్చింది. ముందునుంచీ అరకొరగానే సరఫరా అయింది. ఎన్నడూ వెయ్యి మెగావాట్లు సాఫీగా రాలేదు. అక్కడి నుంచి ఆశించిన సరఫరా తగ్గిపోవటంతో తెలంగాణ డిస్కంలు బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలు చేయాల్సి వచ్చింది. దీంతో 2017 నుంచి 2022 వరకు పడిన అదనపు భారం రూ.2083 కోట్లు. 2022 ఏప్రిల్ నుంచి ఈ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మరోవైపు ఛత్తీస్? గడ్ నుంచి విద్యుత్తును తెచ్చుకునేందుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (పీజీసీఐఎల్) తో 1000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు కారిడార్ బుక్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ కారిడార్ కూడా విద్యుత్తు సంస్థల కొంప ముంచింది. బుకింగ్ ఒప్పందం ప్రకారం విద్యుత్తు తెచ్చుకున్నా తెచ్చుకోకపోయినా పీజీసీఐఎల్ కు సరఫరా ఛార్జీలు కట్టాల్సిందే. ఈ లెక్కన వాడకున్నా కట్టిన అదనపు ఛార్జీలు రూ.638 కోట్లు.

దీనికి తోడు గత ప్రభుత్వం నిర్వాకంతో కారిడార్ల బుకింగ్ తో అదనపు నష్టం వాటిల్లింది. కేవలం 1000 మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా.. అనవసరంగా మరో 1000 మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు అడ్వాన్సుగా కారిడార్ బుక్ చేసింది. ఛత్తీస్? గడ్ విద్యుత్తు లభించే అవకాశం లేదని ఈ కారిడార్ ను అర్ధాంతరంగా రద్దు చేసుకుంది. ఈలోగా జరగాల్సినంత నష్టం జరిగింది. పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాలని పీజీసీఐఎల్ డిస్కంలకు నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం చేసుకోవటంతో ఈ సమస్య తలెత్తింది.

ఈ విద్యుత్తు కొనుగోలు ఒప్పందానికి ఇప్పటివరకు తెలంగాణ ఈఆర్సీ ఆమోద ముద్ర వేయనే లేదు. ఈఆర్సీ ఆమోదం లేకుండా ఛత్తీస్? గడ్ కు చెల్లించిన వేల కోట్ల రూపాయలన్నీ అడ్డదారి చెల్లింపులుగానే పరిగణించాలనే వాదనలు కూడా ఉన్నాయి.



## ట్రాఫిక్ కానిస్టేబుల్ కు సీఎం రేవంత్ అభినందనలు

వాహనాల నియంత్రణ మాత్రమే తన డ్యూటీ అనుకోకుండా సాటి మనిషికి సాయం చేయడం తన బాధ్యత అని భావించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ సురేష్ కు నా అభినందనలు.సురేష్ సహకారంతో సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకున్న సోదరి యూపీఎస్సీ పరీక్షలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆల్ ది బెస్ట్.

## హైదరాబాద్ లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం..



హైదరాబాద్: నగరం లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. బలమైన గాలుల ధాటికి కొన్ని చోట్ల చెట్లు విరిగి పడ్డాయి..గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, షేక్‌పేట, ఖైరతాబాద్, పంజాగుట్ట, లక్డీకపూల్, అమీర్‌పేట, రాజేంద్ర నగర్, అత్తాపూర్, కిస్మత్ పురా, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, యూసఫ్‌గూడ, లంగర్ హౌస్, గండిపేట్, శివరాంపల్లి, ఎల్బీ నగర్, మన్సూరాబాద్, నాగోల్, బీఎన్‌రెడ్డి నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో జోరుగా వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. జీహెచ్ఎంసీ విపత్తు నిర్వహణ బృందాలు రంగం లోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి..

## దేశవ్యాప్తంగా గవర్నర్ల మార్పుకు రంగం సిద్ధం

### తెలంగాణకు అశ్వినీ కుమార్ చౌబే, కర్నాటకకు కిరణ్ కుమార్ రెడ్డి?!





న్యూఢిల్లీ జూన్ 17 : జాతీయ రాజకీయాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. అన్ని రాష్ట్రాల గవర్నర్లను మార్చడానికి రంగం సిద్ధమయింది. కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రాల గవర్నర్ల మార్పులు చేర్పులు చేయబోతోంది.ప్రస్తుతం తెలంగాణకు ఉన్న ఇన్ ఛార్జీ గవర్నర్ సిపి. రాధాకృష్ణన్ పాండిచ్చేరి, జార?ండ్ గవర్నర్ గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు మాజీ కేంద్ర మంత్రి అశ్వినీ కుమార్ చౌబే గవర్నర్ కాబోతున్నట్లు సమాచారం. ఇదిలావుండగా తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోందని తెలుస్తోంది. మోడీకి అత్యంత నమ్మకస్తుడైన అశ్వినీ కుమార్ చౌబేను తెలంగాణ గవర్నర్ గా నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిసివున్నప్పుడు (ఉమ్మడి ఏపి) ముఖ్యమంత్రిగా పనిచేసిన బిజెపి నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డిని కర్నాటక రాష్ట్రానికి గవర్నర్ గా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మెదక్" ఘటనపై ఆవాజ్ ఖండన



హైదరాబాద్ : మెదక్ లో సంఘ్ పరివార్ మూకలు ఒక పథకం ప్రకారం బక్రీద్ సందర్భంగా మత కలహాలు రెచ్చగొట్టి ముస్లింలపై దాడులకు పాల్పడడాన్ని, ఆస్తులను, జీవనాధారాలను ధ్వంసం చేయడాన్ని, ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అల్లర్లకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, జీవనోపాధి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నది. బక్రీద్ ముందు నుండి గోరక్ష దళాల పేరుతో ముస్లింలపై దాడులు చేయడానికి సంఘ్ పరివార్ ప్రణాళికలు రూపొందించుకున్నది. అందులో భాగంగానే ముస్లింల దగ్గర ఉన్నవి ఆవులు కావు, మగపశువులే అని పశువుల డాక్టర్లు, పోలీసులు చెప్పారు. వాటిని కూడా గోశాలకి తరలిస్తామని పోలీసులు చెప్పారు. అంతటితో ఆగితే విధ్వంసం అల్లర్లు జరిగేవి కాదు. సంఘ్ పరివార్ లక్ష్యం గోవులను రక్షించడం కాదు అల్లర్లు సృష్టించడం. అందుకే సంఘ్ పరివార్ మూకలు కావాలనే మదర్సాలలోకి, ముస్లింల ఇళ్లలోకి చొరబడి దాడులకు పాల్పడ్డారు. ఇళ్లల్లోకి అక్రమంగా చొరబడుతున్న సంఘ్ పరివార్ మూకలను అడ్డుకుంటే హిందువులపై దాడి చేశారని దుష్ప్రచారం మొదలుపెట్టారు. గాయపడిన ముస్లింలను చికిత్స చేస్తున్న హాస్పిటల్ పై దాడి చేసి విద్వంసం సృష్టించారు. ముస్లింలకు చెందిన షాపులను ధ్వంసం చేశారు. ధ్వంసం చేయబడిన హాస్పిటల్స్ కూడా ముస్లింలవే. ఇలా జరిగిన పరిణామాలను చూస్తుంటే ఇవన్నీ పథకం ప్రకారం జరిగినవే అనేది అర్థం అవుతుంది. గో రక్షణ పేరుతో ముస్లింల యొక్క ఆస్తులని, జీవనాధారమైన షాపులని విధ్వంసం చేయడం, అల్లర్లు సృష్టించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందడం సంఘ్ పరువార్ మూకల అసలు లక్ష్యం. దానికోసమే కుట్ర పన్నారని స్పష్టమవుతుంది. పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా లేక పోవడం వలన అల్లరి మూకలు రెచ్చిపోయాయి. ఇప్పటికైనా రాష్ట్ర పోలీస్ యంత్రాంగం అప్రమత్తం కావాలి. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. మెదక్ లో అల్లర్లపై సమగ్ర దర్యాప్తు జరిపి అల్లర్లకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, అల్లర్లలో ఉపాధి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నాం.

## సింగరేణి ఐటీ విభాగానికి జాతీయస్థాయి అవార్డు

### ఎక్స్ ప్రెస్ కంప్యూటర్ వారిచే బహూకరణ
### సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అభినందనలు



హైదరాబాద్ : సింగరేణి భవన్, జూన్ 17, 2024సింగరేణి సంస్థ ఉద్యోగుల సమాచారానికి, సేవలకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్నందుకు గుర్తింపుగా కంప్యూటర్ ఎక్స్ ప్రెస్ అనే సంస్థ వారు జాతీయస్థాయిలో అత్యుత్తమ ఐటీ సేవల కంపెనీగా సింగరేణికి అవార్డును అందజేశారు. ఆదివారం రాత్రి జైపూర్ లో జరిగిన జాతీయస్థాయి సమావేశంలో ఈ అవార్డును సింగరేణి సంస్థకు ప్రదానం చేశారు. సోమవారం ఉదయం సింగరేణి భవన్ లో జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ జి.దేవేందర్ నేతృత్వంలో ప్రాజెక్టు మేనేజర్ ఐటి శ్రీ హర ప్రసాద్, ఐటీ డిప్యూటీ జనరల్ మేనేజర్లు శ్రీ హరి శంకర్, శ్రీ హరి ప్రసాద్, మేనేజర్ ఐటీ శ్రీ రామలక్ష్మయ్య ఈ పురస్కారాన్ని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అందజేశారు. సింగరేణి సంస్థ కు ఎంటర్ప్రైజ్ అప్లికేషన్ కేటగిరీలో ఈ అవార్డు లభించింది. ఉద్యోగుల సమస్త సమాచారం, ప్రమోషన్లు, తదితర అన్ని విషయాలను ఎంప్లాయి పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పొందుపరుస్తున్నందుకు ఈ జాతీయస్థాయి సమావేశంలో ప్రత్యేక ప్రశంస లభించింది. సింగరేణి సంస్థ ఎస్ ఏ పి ని (ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ సాఫ్ట్ వేర్) అమలు జరిపిన దేశంలోని మొట్టమొదటి బొగ్గు కంపెనీగా కూడా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది.

ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమాచారాన్ని డిజిటలైజ్ చేస్తున్నందుకు మరో అవార్డు లభించడం పట్ల సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలియజేశారు. అనతి కాలంలోనే సింగరేణి సంస్థను పేపర్ లెస్ కంపెనీగా రూపుదిద్దాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఎస్ ఏ పి ద్వారా ముఖ్యమైన విభాగాల లావాదేవీలు మొత్తం కంప్యూటర్ ఆధారంగా నిర్వహిస్తున్నామని, ఇకపై సింగరేణిలోని అన్ని లావాదేవీలు కూడా ఈ ఆర్ పి ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఆర్థిక మోసాలకు సగం మంది బలి..

### మూడేండ్లలో 47 శాతం మంది ఆర్థిక మోసాల బాధితులే..
### యూపీఐ, క్రెడిట్ కార్డు మోసాలే ఎక్కువ..



ముంబయి: గడిచిన మూడేండ్లలో దేశంలో 47 శాతం మంది ఆర్థిక మోసాల బారిన పడ్డారని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. తాము లేదా తమ కుటుంబ సభ్యులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆర్థిక మోసాలకు గురైయ్యారని లోకల్ సర్కిల్స్ సర్వేలో తేలింది. యూపీఐ, క్రెడిట్ కార్డ్ మోసాలే అధికంగా జరిగాయని పేర్కొంది. దేశ వ్యాప్తంగా 302 జిల్లాల నుంచి 23,000 మందిని ఈ సర్వేలో భాగస్వామ్యం చేసింది. ఇందులో 62 శాతం మంది పురుషులు కాగా, 38 శాతం మంది మహిళలు ఉన్నారు. సగం మందికి పైగా తమ క్రెడిట్ కార్డులపై దేశ, విదేశీ వ్యాపారులు, వెబ్ సైట్ సంస్థలు అనధికారిక చార్జీలను వేశారని తెలిపారు. ఇక సర్వేలో పాల్గొన్న వారిలో 43 శాతం మంది తాము లేదా తమ కుటుంబ సభ్యులు క్రెడిట్ కార్డ్ లావాదేవీల్లో మోస పోయామని, 36 శాతం మంది యూపీఐ లావాదేవీల్లో నష్ట పోయామన్నారు. పట్టణాల్లో మోస పోయిన ప్రతీ 10 మందిలో నలుగురు చెల్లింపును అంగీకరించడానికి పంపిన లింక్ లేదా క్యూఆర్ కోడ్ వల్ల వారి ఖాతా నుంచి తెలియకుండానే డబ్బు బదిలీ అయ్యిందని తెలిపారు. గత మూడేళ్లలో పట్టణ ప్రాంతాల్లో ప్రతీ ఇద్దరిలో ఒక్కరు అనధికార చార్జీలకు గురైయ్యారు. ఇలాంటి మోసాలను ఎదుర్కొన్నట్లు 53 శాతం మంది పేర్కొన్నారు. లోకల్ సర్కిల్స్ రిపోర్ట్ ప్రకారం.. ఆర్బీఐ, యూపీఐ, క్రెడిట్ కార్డులు జారీ చేసే బ్యాంకులు ఇలాంటి ఆర్థిక మోసాలను నిరోధించేందుకు మరిన్ని రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అధ్యయనంలో తేలింది. దేశం లోని వేలాది మంది డేటా విక్రేతల ద్వారా వినియోగదారుల క్రెడిట్ కార్డ్ డేటా సులభంగా అమ్మకానికి అందుబాటు లోకి వచ్చిందని లోకల్ సర్కిల్స్ తెలిపింది. పాన్ కార్డ్, ఆధార్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్, చిరునామా వంటి వ్యక్తిగత సమాచారం అమ్మకానికి డేటాబేస్ లలో సులభంగా అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఆర్థిక మోసగాళ్లు సులభంగా ప్రజలను బురిడి కొట్టిస్తున్నారని వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 300 శాతం పెరిగి 36,075కు చేరాయని ఇటీవల ఆర్బీఐ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గత రెండేండ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగాయని వెల్లడించింది. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది..

## రాష్ట్రంలో గంజా,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం

- బాలిక కుటుంబానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది
- బాలిక మృతికి కారకులను కఠినంగా శిక్షిస్తాం
- బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క




హైదరాబాద్ జూన్ 17 : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండా కు చెందిన బాధిత బాలిక కుటుంబాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియుమహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పరామర్శించారు. జరిగిన సంఘటనపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామి ఇచ్చారు.. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.. రాష్ట్రంలో గంజా,మత్తు మాఫియాలను ఉక్కు పాదంతో అణిచి వేస్తున్నామని అన్నారు.. డ్రగ్స్, గంజాయిని వల్ల వ్యక్తి యొక్క ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం నష్టం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఆగాయి త్యాలు జరగకుండా వాటి మూలలపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల వినియోగంపై పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని మంత్రి తెలిపారు. జరిగిన సంఘనపై పూర్తి వివరాలు సేకరించి దోషులనులను శిక్షంచే విధంగా అధికారులను కోరారు. భావిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉ ఒటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం బలరాం,ఎంఎల్ఏ రామచంద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు, కేటీఆర్ లకు కౌంటర్ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు..

హైదరాబాద్ : మేము చెప్పిన ప్రతీ మాటకు కట్టుబడి ఉన్నాం.. మీరు వదిలిన అస్తవ్యస్థ ఆర్థిక వ్యవస్థను సెట్ చేస్తున్నాం.. చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే అంటే.. హరీష్ రావు పరిస్థితి అర్థం అవుతుంది.. తెలంగాణ ప్రజల ఆలోచనలను అమలు చేస్తాం. ఏపీ ఆలోచనలు కాదు..12 ఏళ్ల తర్వాత గ్రూప్ -1 పరీక్ష మేమే నిర్వహించాం. త్వరలో జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం..మూడు నెలలు పరిపాలన చేయగానే ఎలక్షన్ కోడ్ వచ్చింది. ఇప్పుడే కోడ్ ముగిసింది. హామీలు అమలు చేస్తాం.. ఆశా వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ రావుకు లేదు.. వాళ్ల హయాంలో గుర్రాలతో ఆశా వర్కర్స్ ను తొక్కించారు.పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుంది. ఘటన జరగడం దురదృష్టకరం.. శాంతి భద్రతల విషయంలో మా ప్రభుత్వం సీరియస్ గా ఉంది.. మత ఘర్షణల విషయంలో సీరియస్ గా ఉన్నాం. వెనక ఎవరి హస్తం ఉన్న ఉక్కు పాదంతో అణిచి వేస్తాం..

# ఘనంగా చల్లూరు గ్రామంలో ఈదుల్- అదహ నమాజ్, జామా మజీద్ & కోబా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో




హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జూన్ 17: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఘనంగా ఈద్- అదహ నమాజు చల్లూరు గ్రామం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో తమ యొక్క నమాజును చేసినారు మజీద్ ప్రముఖులు పెద్దలు మౌలానా ముక్తదేఆలం మరియు మౌలానా ముక్తి జుబేర్ అన్సారి తమ యొక్క ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా పాటించవలసిన తమ యొక్క హుజూర్ సల్లెల్లాహు అలైహి వ సల్లం ప్రవర్తన గురించి మరియు ప్రతి ఒక్కరి మీద ఖుర్బానీ ఇవ్వడం ఉన్నదని మరియు ప్రతి ఒక్కరి మీద ఐదు పూటల నమాజ్ ఉందని ఈ సారాంశంలో తెలిపారు ఇట్టి కార్యక్రమంలోని చల్లూరు గ్రామం ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఫషయోద్దీన్,రిపోర్టర్ ఫయాజ్, జామా మజీద్ సదర్ మొహమ్మద్ జాఫర్ పాషా, నాయబ్ సర్దర్, ఫక్రుద్దీన్, అఖిల్, కలాం, నసిరుద్దీన్, తదితరులు ముస్లిం మైనార్టీ నవ్ జవాన్ పెద్దలు పాల్గొన్నారు,

# దౌల్తాబాద్ మండలం గోక ఫసల్వాద్ గ్రామం లో బక్రీద్ పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్27): ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, జీవితకాలంలో ఒక్కసారైన హజ్ యాత్ర చేయాలనే నియమం ఉంది. అది కూడా కష్టపడి సంపాదించిన సొమ్ముతో, ఎలాంటి స్వార్ధపూరిత ఆలోచనలు లేకుండా, రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలన్నానే బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఈద్ అల్-అధాను బక్రీద్ లేదా 'త్యాగం యొక్క పండుగ' అని కూడా పిలుస్తారు, ఇది ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అత్యంత గౌరవనీయమైన ఇస్లామిక్ పండుగలలో ఒకటి . భారతదేశంలో, సాంస్కృతిక మరియు మతపరమైన వైవిధ్యం యొక్క గొప్ప వస్త్రాన్ని కలిగి ఉన్న దేశం, ఈద్ అల్-అదా ముస్లిం సమాజ హృదయాలలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఈ కార్యక్రమం లో ముస్లిం పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభకాంక్షలు తెలిపిన అచ్చంపేట ఎమ్మెల్యే




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 17): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో సోమవారం బక్రీద్ పండగను పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనార్టీ సోదరులు పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్థనలు ముగించుకొని వస్తున్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకైనా పవిత్ర బక్రీద్ ప్రవచనాన్ని ముస్లిమ్స్ సోదరులు ఎంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని ముస్లిం సోదర సోదరీమణులకు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి గౌస్ పాష, ఇమ్రాన్, ముజీబ్, అక్రమ్ , మహబూబ్ అలీ మరియుస్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాసులు,కటకం రఘురాం, మైరె శ్రీను,రాజేందర్, హరిశ్చంద్ర, దొడ్ల నర్సయ్య యాదవ్, తిరుపతయ్య గౌడ్, కపిలవాయి శేఖర్, కొండూరు చంద్రశేఖర్ ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రజావాణికి ప్రజాపాలన దరకాస్తూలే ఎక్కువ




తెలంగాణ కెరటం జూన్ 17 దర్మపురి నియ్జెజక వర్గ ప్రధినిది: నార్తర్న్ పవర్ డిస్ట్రబ్యూషన్ కంపెని ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సంస్థ విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతు విద్యుత్ ప్రజావాణి ప్రతి సొమవారం నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ఏ ఈ శ్రీనువాస్ తెలిపారు

విద్యుత్ ప్రజావాణి కి పిటిషన్ డ్లు ఎక్కువగా ప్రజాపాలనలో తీసుకున్న జీరో బిల్లు విద్యుత్ సమస్యల దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు వెల్గటూర్ సబ్ స్టెషన్ సెక్షన్ పరిదిలో వెల్గటూర్ పైడిపల్లి ముత్తునూర్ స్థంభంపల్లి సబ్ స్టెషన్ డ్లు వస్తాయని వాటిపరిదిలో ప్రజాపాలన మీద 12 దరకాస్తులు రాగా డీటిఆర్ సిఫ్టింగ్ పై 04 దరకాస్తులు వచ్చాటని బిల్లులు రివిజన్ గురించి రెండు దరకాస్తులు వచ్చాయని ఏ ఈ శ్రీనువాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పిర్యాదుదారులు తదితరులు పాల్గోన్నారు

# భారత్‌లో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు పర్యటన

అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ రెండ్రోజుల భారత పర్యటనకు వచ్చారు. సోమవారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్‌తో జేక్ సలివన్ సమావేశమయ్యారు. పరస్పర ప్రయోజనాలపై ఇరువురు చర్చించారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం గురించి మాట్లాడారు. అలాగే ఇరు దేశాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధి బృందాలతోనూ వీరు చర్చించనున్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం



తెలంగాణ కెరటం: నందిగాం మండల్ ప్రతినిధి: జూన్ 17 ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఆవుల ఆంజనేయులు నందిగామ మండల రంగాపూర్ ముస్లిం సోదరులకు ఆవుల ఆంజనేయులు BRS సీనియర్ నాయకుడు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేశారు. త్యాగానికి సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రతీ ఒక్కరికి పై ఎల్లప్పుదూ ఉండాలని ఆకాంక్షించారు పి ప్రవీణ్ గౌడ్

# దైవభక్తికి,త్యాగనిరతికి చిహ్నాం బక్రీద్ పండుగ



తెలంగాణ కెరటం: నందిగాం మండల్ ప్రతినిధి: జూన్ 17: ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు అచంచలమైన దైవభక్తికి, త్యాగనిరతికి బక్రీద్ పండుగ చిహ్నమని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు.భక్తిభావం,విశ్వాసం, కరుణ,ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆయన ఆకాక్షించారు. పి.ప్రవీణ్ గౌడ్

# కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ అందజేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 17): అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. విద్యార్థులు కరాటే పట్ల ఉన్న ఆసక్తి ప్రతిభను చూపిన విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 17):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మండల పరిధిలోని గుట్ట మీది తాండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గణేష్ అచ్చంపేట మండల పరిధిలోని లింగోటం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రధాన రహదారి పక్కన అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గణేష్ మృతదేహాన్ని పరిశీలించి బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# బాలిక అంటేనే 'భారం'

ప్రస్తుతం ప్రపంచీకరణ జరిగి లింగవివక్ష విషయంలో కొంత మార్పు వచ్చినప్పటికీ ఇంకా దేశంలో ఎక్కడో ఒకచోట ఆడపిల్లలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయి. దీనికి నిర్భయ, దిశ లాంటి ఘటనలే ఉదాహరణ. బాలిక పుట్టడంలో వివక్ష, పెంపకంలో వివక్ష, ఉద్యోగ అవకాశాలలో వివక్ష, చివరికి వివాహ సమయంలోనూ వివక్ష చూపుతున్నారు. ఇప్పటికీ కొందరు బాలిక అంటేనే 'భారంగా' భావిస్తున్నారు. ఇది భవిష్యత్ సమాజానికి ఒక విపత్కర పరిస్థితి.

# త్యాగానికీ ప్రతీక బక్రీద్ మండల కో-ఆప్షన్ సభ్యులు రియాజ్



తెలంగాణ కెరటం జూన్ 17 దర్మపురి నియ్జెజక వర్గ ప్రధినిది: త్యాగానికీ మానవసేవకు ప్రతీకైన బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగ అని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియజ్ అన్నారు సొమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గాల వద్ద ఘనంగా సముహిక ప్రార్థన (నమాజ్) నిర్వహించడం జరిగింది. ఉమ్మడి మండలంలోని గుల్లకోట, శాఖపూర్, జగదేవ్ పేట, అంబారిపేట, గొడిషెలపేట, పాతగుడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద ఇమామ్ చే దివ్య ఖురాన్ గ్రంధంను పఠనం చేయించి, మహ్మద్ ప్రవక్త బోధనాలే ఆదర్శంగా సర్వలోక శాంతి చేకురేలా సమైక్యతతో సన్మార్గంలో జీవనం కొనసాగాలని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని, దాన ధర్మాలు, ఖుర్బానీ పంచి వేడుకలు జరుపుకున్నట్లు ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, ఫకీరోద్దిన్, రఫీ, అనీఫ్, అల్లీ సాబ్, రహీం, అబ్దుల్లా, అలీం, అబ్బాస్, దస్తగిరి, అంకూస్, హఫీజ్, తాజ్, అప్సర్, ప్యార్ మియా, నజీర్, సాదుల్లా, ముస్తఫా, సాదిక్, హైదర్, నసీరోద్దిన్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలను ఉపయోగంలోకి తెచ్చి కోచ్ లను నియమించాలి

**– జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి:ఎద్మ శ్రీను యాదవ్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూన్ 17): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా పడి ఉన్నాయని వాటిలో సరైన కోచ్ లను నియమించి క్రీడా ప్రాంగనాలను వినియోగంలోకి తీసుక రావాలని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎద్మ శ్రీను యాదవ్ సోమవారం ఒక ప్రకటనల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా ప్రాంగణాలు నిర్మించడం జరిగిందని అన్నారు. క్రీడాకారులను తయారు చేయాలనే సదుద్దేశంతో క్రీడా ప్రాంగణాల నిర్మాణాలకు లక్షలు ఖర్చుపెట్టిన నేటికి మాత్రం అందులో సంబంధిత కోచ్ లను నియమించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది నిరుద్యోగ పీఈటీ లు ఉన్నారని ప్రతి ఏడాది మరో రెండు వేల మంది పిఈటిలు శిక్షణ పూర్తి చేసుకుని బయటికి వస్తున్నారని ఆయన తెలిపారు.

క్రీడా ప్రాంగణాల్లో కోచ్ లను నియమించి సరైన శిక్షణ ఇప్పిస్తే క్రీడారంగంలో రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలు, కళాశాలలో కూడ సరిపడా వ్యాయామ ఉపాధ్యాయులు లేరని ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో వ్యాయామ విద్యను ప్రవేశపెట్టినట్లయితే దేశానికి క్రీడల్లో మంచి గుర్తింపుతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,17 : కోరుట్ల పట్టణంలోని శ్రీ దుర్గా దేవాలయం (కాలేజ్ గ్రౌండ్) ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా మాత అమ్మ వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ గారి ఆధ్వర్యంలో చండి హెూమం, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వాసం శివప్రసాద్, వాసం రణధీర్, వైద్యులు మిట్టపెల్లి రాజేష్, శ్రీ లక్ష్మి, జుంబర్తి రమేష్, గుడ్ల శ్రీనివాస్, కొక్కుల మురళి, గురుడు లక్ష్మీపతి, సామల్ల సాయి, గుడ్ల శ్రీకాంత్, కొక్కుల ఆనంద్, ఇత్యాల శంకర్, ఊరడి నరేందర్, గుండేటి రాజారాం, గుండేటి అశోక్, గౌటీ రోహిత్, గందె నవీన్, గుండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సీనియర్ తైక్వాండో కోచ్ గా నావనంది రమేష్ ఎంపిక




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,17 : ఉత్తమ సీనియర్ తైక్వాండో కోచ్ గా జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన నావనంది రమేష్ ఎంపిక య్యారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ లో ఆదివారం రోజున జరిగిన కోచేస్ అభినందన సభలో జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ నావనంది రమేష్ ఈ సంవత్సర ఉత్తమ సీనియర్ కోచ్ అభినందన సర్టిఫికేట్ ను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి, ప్రెసిడెంట్ ముత్తా శ్రీనివాస్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ జి.సంతోష్ కుమార్, కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.రాజేందర్, కోచ్ సోయబ్, తెలంగాణ జిల్లాల తైక్వాండో కోచ్ లు, సెక్రటరీలు, ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**పాకిస్థాన్ కోచ్ గ్యారీ కిర్టెన్ కి హర్భజన్ సూచన**

పాకిస్థాన్ జట్టులో ఐక్యత లేదన్న ఆ టీమ్ కోచ్ గ్యారీ కిర్టెన్ వ్యాఖ్యలతో మాజీ క్రికెటర్ హర్భజన్ ఏకీభవించారు. 'గ్యారీ నీ టైమ్ వేస్ట్ చేసుకోకు. తిరిగి టీమ్ ఇండియాకు కోచ్ గా వచ్చేయ్. నువ్వొక అరుదైన వజ్రానివి. గొప్ప కోచ్వి, మెంటార్ వి. భారత్ 2011 ప్రపంచకప్ గెలవడంలో నీది కీలకపాత్ర. జట్టులో అందరికీ స్నేహితుడిగా ఉంటూ ముందుకు నడిపించావ్' అని భజ్జీ ఈ సౌతాఫ్రికా మాజీ దిగ్గజాన్ని ఆహ్వానించారు.

## బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చిన్నారెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రవక్తల అచంచలమైన త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదన్న స్ఫూర్తిని చాటిచెపుతోందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17: బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డిలి త్యాగం కరుణ సహనాన్ని చాటి చెప్పే భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగ బక్రీద్ సందర్భంగా ఈరోజు గౌ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## రేకొండ వినాయక రెడ్డి సంఘం అధ్యక్షుడిగా దాసరి సాగర్ రెడ్డి ఎన్నిక



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 17: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో సోమవారం వినాయక రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా దాసరి సాగర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వర్ణ సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ సందీప్ రెడ్డి కోశాధికారి చాడ అనిల్ రెడ్డి లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రెంటాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు.కార్యవర్గ సభ్యులు పరుపాటి రవీందర్ రెడ్డి, పొరండ్ల సంపత్ రెడ్డి, కాంతాల లక్ష్మారెడ్డి, బిల్లా చంద్రారెడ్డి, రొంటాల సూర్య ప్రకాష్ రెడ్డి, రొంటాల ఉమామహేశ్వర్ రెడ్డి, అరుణ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి లు ఎన్నికయ్యారు.

## చేర్యాల లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 17: చేర్యాల మండల వ్యాప్తంగా సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. చేర్యాల మండల కేంద్రంలోని ఈద్గా వద్ద బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం మైనారిటీ సోదరులు ఉదయాన్నే ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనారిటీ సోదరులు మాట్లాడుతూ.. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరు మంచి శాంతియుత వాతావరణంలో జరుపుకున్నట్లు తెలిపారు. అనంతరం ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆయా.... ఈద్గా లలో ఘనంగా నిర్వహించిన బక్రీద్ ప్రార్థనలు..





తెలంగాణ కెరటం జూన్ 17 జవహర్ నగర్ కాప్రా (పంతుల శ్రీనివాస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో గల ఆయా.. ఈద్గా లలో బక్రీద్ ఈదుల్ జూహ ప్రార్ధన లు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం రోజున వెంకటేశ్వర కాలనీలోని పాత ఈద్గా లో ఇమామ్ ఎండి సాబేర్. మరియు ఎండి. ముజాహ్ద ఆలం, వికలాంగుల కాలనీలోని నయా ఈద్గా లో, ముఫ్తీ జావేద్ మౌలానా మరియు సుల్తాన్ మౌలానా, అంబేద్కర్ నగర్ ఈద్గా లో, హాపిజ్ ఎండి, ముఫ్తీ సర్వర్ సాబ్ , మల్కారం ఈద్గాలో ఇమామ్ షైబాజ్ ఆలం, ఫరానగర్ ఈద్గా లో, ఇమామ్ ఎండి సాబిర్, అరుంధతి నగర్ ఈద్గా లో ఇమామ్ మాషక్ హుక్ జమ, వైయస్సార్ నగర్ డంపింగ్ యాడ్ ఈద్గా లో, హాఫిజ్ ఇమామ్ ముర్తుజా ఆలం సబ్,... సమక్షంలో ప్రార్ధనలు జరిగాయి. ఈ పై కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు, ఎండి పాషామియా కార్యదర్శి అల్లా, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించడం జరిగింది, హకీమ్ ఖాన్ సాబ్, షేక్ అహమద్, షేక్ షఫీ, ఎండి వహీద్, మౌలానా ఖాద్రి, మౌలానా, షేక్ ఇస్మాయిల్, షేక్ హబీబ్, టీ మస్తాన్, ఉమర్ దరాస్, సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, అఫ్జల్ ఖాన్, సయ్యద్, అఫ్జల్, అఖ్తర్, ఎండి. ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, అహ్మద్ , ర్ ఎం పి డాక్టర్ యూసుఫ్, ఎండి మోయిన్, ఎండి కలీం, ఎండి నూరుద్దీన్ ఫారూఖ్, ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఎండి కరమ్ ఖాన్, హసన్, ఎండి జావీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగిసినందుకు పూర్తి స్థాయిలో సహకరించిన పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, అభినందనలతో కార్యదర్శి కాలేష .

# ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా హిందూ ముస్లిం భాయి భాయిగా ఉండాలి.

- మెదక్ లో జరిగిన సంఘటన దురదృష్టకరం.
- 1000 సంవత్సరాలుగా కలుస్తున్న జాతుల మధ్య ఇలాంటి సంఘటనలు సహించరానిది.
- టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 17: మెదక్ పట్టణంలో జరిగిన రెండు వర్గాల ఘర్షణ గత వెయ్యి సంవత్సరాలుగా కలిసివుంటున్న జాతుల మధ్య ఇలాంటి సంఘటనలు సహించరానివని పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు. రామయంపేట్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా దేశ సమగ్రతను చెడగొడతాయన్నారు. దీనికి బాధ్యులు ఎవరైనా తప్పు ఎవరు చేసినా వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు. శాంతి సప్రజలందరూ కాపాడవలసి ఉందన్నారు తప్పు చేసిన ఎవరినైనా తగిన విధంగా శిక్షించడం జరుగుతుందన్నారు తప్పు చేసిన వారిని శిక్షించడంలో ఎలాంటి పక్షపాతం కూడా చూపించేది లేదని చట్టం తన పని తాను చేసుకోబోతుందని చట్టం దృష్టిలో అందరూ ఆయన అన్నారు. తప్పు చేసిన చట్ట ప్రకారం గుర్తించి శిక్షించడం జరుగుతుందని ప్రజలందరూ సామరస్యంగా ఉండాలని ఆయన కోరారు కోనాపూర్ సొసైటీ సభ్యుడు సిద్ధ రాములు జిల్లా సేవల అధ్యక్షుడు జహీరుద్దీన్ ఎంపీటీసీ నాగులు బైరం కుమార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సఫిలగూడ లేక్ పార్క్ సమస్యల పరిష్కారానికై ఈటెలకు వినతి..

- బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో





మేడ్చల్ మల్కాజిగిరి, జూన్ 17 (తెలంగాణ కెరటం): పలు కాలనీ వాసులు వారికి శుభాకాంక్షలు తెలిపి, పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా సఫిలగూడ లేక్ పార్క్ లో మురుగు నీటి శుద్ధికారణ యూనిట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాజపేయ్ నగర్ అండర్ పాస్, ఆనందబాగ్ లో ఎం. ఎం.టీ. ఎస్ స్టాప్, సఫిలగూడ రైల్వే గేట్ వద్ద ఎమర్జెన్సీ అండర్ పాస్, దోమల సమస్య తదితర అంశాల ముందు ఉంచారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జి. హెచ్ ఎం సి ఇంజనీరింగ్ అధికారులు మహేష్, దీపక్, వాటర్ వర్క్స్ అధికారులు భాస్కర్, నవీన్, టి. ఎస్. సి. పి. సి. డి. ఎల్ అధికారులు యాదగిరి సిబ్బంది రాంబాబు, దుర్గాప్రసాద్, శానిటైజేషన్ సిబ్బంది శ్రీనివాస్, గిరి, బాలమని, ఆనందబాగ్, శ్రీకృష్ణ నగర్,దేవి నగర్, బలరాం నగర్, సీతారాం నగర్, లాఫింగ్ క్లబ్ సభ్యులు, కార్పొరేటర్ శ్రవణ్,రాజ్య లక్ష్మి, బీజేపీ నాయకులు రాంబాబు, డి.ఎన్ వెంకటేష్, మహేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన స్కార్పియో వాహనం.

- తృటిలో తప్పిన ప్రమాదం.
- ఝాన్సీ లింగాపూర్ మాజీ సర్పంచ్ మానెవల్ల రామకృష్ణయ్య ముదిరాజ్ కారు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 17: మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులోని పకీర్ సాబుల గుట్ట వద్ద కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. స్కార్పియో వాహనం కాళీ బూడిదయింది. కారు నెంబర్ టీఎస్ 35 ఈ 98 99 స్కార్పియో కారు ధ్వంసం అయిపోయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మానెగండ్ల రామకృష్ణయ్య కు చెందిన స్కార్పియో కారు అదుపుతప్పి రోడ్ కిందకి జ్యూస్ కి వెళ్ళింది. ఈ ఈ ప్రమాదంలో డీజిల్ ట్యాంక్ పగిలిపోయి ఒక్కసారిగా మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ శివ చాకచక్యంగా ఇలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణయ్య చెల్లెలు ఏడుపాయల వనదుర్గ మాత వద్ద ముక్కు తీర్చుకోవడం కోసం రామకృష్ణయ్య కారులో కాట్రియా ల నుండి కుటుంబ సభ్యులతో ఏడుపాయలకు వెళ్లారు. అక్కడ అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ముక్కులు తీర్చుకున్నారు. భోజనం అనంతరం తిరిగి రామాయంపేట మండలం కాట్రియాల తన చెల్లెలు ఇంటికి కారులో వచ్చి వారిని ఇంటి వద్ద దింపివేసినట్లు తెలిపారు. కార్యాల నుండి రామకృష్ణయ్య కారులో రామాయంపేట వైపు బయలుదేరాడు. తన స్వగ్రామం ఝాన్సీ లింగాపూర్ వెళ్తానని అనగానే డ్రైవర్ అక్కన్నపేట గేటు వద్ద కారును ఆపి మరో కారులో రామకృష్ణయ్యను ఝాన్సీ లింగాపూర్ పంపించారు. ఆయన కూతురు రామాయంపేట ఇంటి వద్ద దింపి వస్తానని కారు డ్రైవర్ శివ కార్లు తీసుకొని వెళ్ళాడు. అక్కడ వారి కూతురుని దింపి తిరిగి వస్తుండగా ఫకీర్ సాబుల గుట్ట వద్దకు రాగానే ఒక్కసారిగా కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. అనంతరం కింద పడిపోయింది. అప్పటికే కూలెంట్, డీజిల్ ట్యాంక్ రెండు పగిలిపోవడంతో మెంటలు చెల్లెలిగాయి. అక్కడికి చేరుకున్న అక్కన్నపేట గ్రామస్తులతో పాటు రోడ్డుపై వెళ్లే ఇతర గ్రామస్తులు కారులో ఇరుక్కున్న శివను వెంటనే బయటకు తీశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది.

## మెదక్ జిల్లా బందు ప్రశాంతం.

- హిందూ ముస్లింల గొడవలు ప్రశాంతంగా మూస్తాయి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 17: మెదక్ జిల్లా కేంద్రంలో గోమాత విషయంలో జరిగిన అల్లర్లలో భారీ ఎత్తున గొడవ జరిగింది. విషయం తెలుసుకున్న ఐజి రంగనాథ్, జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి, అదనపు ఎస్పీ మహేందర్ జిల్లా పోలీసులు గొడవను సద్దు మణిగించారు. ఎవరైతే నేరం చేశారో వారిని జైలు పంపడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి, బజరంగ్దళ్, బీజేవైఎం నాయకులు సోమవారం బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా మెదక్ జిల్లాలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడ కూడా గొడవలు కాకుండా పోలీస్ బందోబస్తు పెట్టారు. మొత్తం మీద బక్రీద్ రోజు బంధు ప్రశాంతంగా నిర్వహించారు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. జిల్లాలో దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు.

## చిన్న షిరిడీలో ఘనంగా 13వ వార్షికోత్సవం

- గౌరీభట్ల శంకర్ శర్మ సిద్ధాంతి, అనిల్ శర్మ సిద్ధాంతి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్17 : చేర్యాల మండలంలోని చిన్న షిరిడీగా పేరుగాంచిన పోతిరెడ్డిపల్లి గ్రామంలో సాయిబాబా 13వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు గౌరీభట్ల శంకర్ శర్మ సిద్ధాంతి, అనిల్ శర్మ సిద్ధాంతి తెలిపారు. ఈ సందర్భంగా గౌరీభట్ల శంకర్ శర్మ మాట్లాడుతూ.. సాయిబాబా ఆలయంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచే సుప్రభాత సేవ, స్వామివారికి అలంకరణ, అభిషేకం, హారతి, స్వామివారికి మహా నివేదన, మంత్రపుష్పములు తదితర కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు విటలయ్య, కత్తుల మాధవరెడ్డి, బట్టు మోహన్ రెడ్డి, కత్తుల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఎల్లమ్మ తల్లికి ఎదుర్కోలు వేడుకలు



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్17 : మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో రెండవ రోజు ఎల్లమ్మ తల్లి ఎదుర్కోలు వేడుకలు భక్తి శ్రద్ధలతో అత్యంత అంగరంగ వైభవంగా ఎదుర్కోలు ను డప్పు చప్పులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌడిపల్లి లో బిజెపి నాయకులు బందుకు పిలుపునిచ్చారు



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జూన్ 17: మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రాజేందర్, మండలం అధ్యక్షులు రాకేష్, పిర్యా తండా సర్పంచ్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి లు కుమార్,మండల్ ఉపాధ్యక్షులు కొండల్ లక్ష్మణ్,మండలం కార్యదర్శి కృష్ణ,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్,దళిత మోర్చా అసెంబ్లీ కన్వినర్ షాగా రాజు,మండలం కోశాధికారి సతీష్, సోషల్ మీడియా కన్వినర్ రమేష్,సోషల్ మీడియా సి ఓ కన్వినర్ రవి,యువ మోర్చా అధ్యక్షులు హరిష్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు విష్ణు, గ్రామల లో బూత్ అధ్యక్షులు, రాజు,మొగులయ్య శ్రీశైలం,బిక్షపతి,ఆంజనేయులు, నాగరాజు, సురేష్ సీనియర్ నాయకులు నర్సిములు, నాగరాజు,ప్రవీణ్, మహేష్, ఏగొండ ఉదయ్ ప్రశాంత్ రెడ్డి, కర్ణాకర్, మహేష్ పాల్గొన్నారు.

## మెదక్ లో జరిగిన సంఘటన లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు తీవ్రంగా ఖండించారు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 17: మెదక్ లో మొన్న జరిగిన సంఘటన లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు తీవ్రంగా ఖండించారు.సుప్రభాత రావు స్వగృహంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెదక్ లో జరిగిన సంఘటన లను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూహింసను, దౌర్జన్యాలను, ఎప్పుడు సహించదని తెలిపారు,ఎవరు తప్పు చేసిన పోలీసులుసమగ్రంగా,నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటారని అన్నారు. మెదక్ ప్రజలు శంతీయుతంగా,కలసి,మెలసి, గతంలో వలనే జీవించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరారు,ఇక పంజా విజయ్ కుమార్ ,మైనంపల్లి హన్మంతరావు,రోహిత్ రావు మెదక్ యం యల్ ఏ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు, సేవా కార్యక్రమాలు చేయడం తప్ప వేరే వ్యాపకం లేని మైనంపల్లి కుటుంబం పై చేసిన వ్యాఖ్యలనుఉపసంహరించుకుని, బహిరంగ క్షమపణ చెప్పాలని, డిమాండ్ చేశారు, ఈ ప్రెస్ మీట్ లో దేవే యాదగిరి,పోచమ్మల అశ్విని, దోమకొండ యాదగిరి, అల్లాడి వెంకట్, కుమార్ సాగర్, మాజీ సర్పంచ్ శివ, ఎన్ ఎస్ యు ఐ శివ,చింతల స్వామి, బైరం శంకర్, చాకలి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.


## డయాలసిస్ పేషెంట్ కు పేషెంట్ కు సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం..



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 17 : ఘట్ కేసర్... సామాజిక సేవ లక్ష్యంగా ఆపదలో ఉన్న నిరుపేదలను తమ సంస్థ నిరంతరం ఆదుకుంటుందని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వై సుందర్ రావు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లోని సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో డయాలసిస్ బాధితుడికి రూ. 15 వేల విలువ గల చెక్కును అందజేశారు. వరంగల్ జిల్లా, పాలకుర్తి మండలం, ముత్తారం గ్రామానికి చెందిన గ్యార సోమయ్యకు రెండు కిడ్నీలు పాడై ఉప్పల్ లోని టీ. ఎక్స్. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. 2 కిడ్నీలు పాడై జీవితకాలం డయాలసిస్ చేసుకోవాల్సి ఉందని, అతని తక్షణ అవసరాల నిమిత్తం తమ సంస్థ ద్వారా రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. సామాజిక సేవ లక్ష్యంగా పనిచేస్తున్న తమ సంస్థలో సభ్యులై నిరుపేదలని ఆదుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జంపాల రమేష్, సోమయ్య, ఐలయ్య, వీరారెడ్డి, దేవేందర్, లింగస్వామి, బంగారు బాబు, మల్లికార్జున రావు, వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవానికి రండి.

### – మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేత.



తెలంగాణ కెరటం: రాయపోల్ ప్రతినిధి :జూన్ 17: రాయపోల్ మండల కేంద్రంలో ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే కళ్యాణ మహోత్సవానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరయ్యేందుకు సోమవారం రాయపోల్ గ్రామ గౌడ సంఘం సభ్యులతో పాటు బిజెపి నాయకులు తన నివాసంలో కలిసి ఎల్లమ్మ ఉత్సవాల కళ్యాణ ఆహ్వాన పత్రికను అందజేశారు. రాయపోల్ మండల కేంద్రంలో జరుగుతున్న ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి హాజరవుతానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వారితో పేర్కొన్నారు. ఎంపీ రఘునందన్ రావు కలిసిన వారిలో గ్రామ గౌడ సంఘం నాయకులు రాయపోల్ బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జ్ అందిపూర్ రాజు గౌడ్. రాయపోల్ మాజీ సర్పంచ్ సింగర్ బోయిన స్వామి. జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి. రాయపోల్ మండల బీజేవైఎం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ ను కలిసిన నాయకులు



తెలంగాణ కెరీటం పిట్లం ప్రతినిధి జూన్ 17: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ను ఆదివారం హైదరాబాదులో తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఎంపీ వారికి ధన్యవాదములు తెలిపారు. ఎవరికీ ఏ సమస్యలున్నా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతిష్ట కొరకు పాటుపడిన వారికి భవిష్యత్తులో మంచి రోజులు ఉంటాయని ఆయన తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటరీ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని, పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగ సమస్యను తీరుస్తానని అన్నారు. బోధన్ నుండి బీదర్ వరకు వయా బాన్సువాడ ,పిట్లం మీదుగా రైల్వే మార్గం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నల్లవాగు ప్రాజెక్టు మాజీ చైర్మన్ గుండు నరేందర్ పిట్లం మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి పిట్లం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నీలకంఠ లోక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు..

### – మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.



మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్ నగర్, జూన్ 17 (తెలంగాణ కెరటం) త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగా నిలుస్తుందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు, జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ ఎంపిటిసి రషీదా బేగం ఇంట్లో నిర్వహించిన బక్రీద్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అనంతరం వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

### – భాజపా తోనే దేశం అభివృద్ధి – మాజీ ఎంపిటిసి రషీదా బేగం..

భారతదేశ అభివృద్ధి భాజపాతోనే సాధ్యమని మాజీ ఎంపిటిసి సభ్యురాలు రషీద్ బేగం అన్నారు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు రషీద్ బేగం భాజపాలో పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. భాజపాతోని దేశం లోని అన్ని రాష్ట్రాలకు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోల్ల బోయిన చంద్రశేఖర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు జవహర్ భాజపా అధ్యక్షులు వివిధ మోర్చల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నరు.

# రాయపోల్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో

### – ఘనంగా ముత్యాలమ్మ నల్ల పోచమ్మ కు బోనాలు



తెలంగాణ కెరటం:రాయపోల్ ప్రతినిధి: జూన్ 17: రాయపోల్ మండల కేంద్రంలోని ఆదివారం రాత్రిగ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ నల్ల పోచమ్మ కు బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనమెత్తికొని డప్పు చప్పుళ్లతో, శివసత్తుల పూనకాలతో, పోతరాజు విన్యాసాలు. వారిఆట.పాటలతో పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వారికి నైవేద్యం, పసుపు, కుంకుమ, ఓడి బియ్యం సమర్పించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో, బంధు, మిత్రులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దౌలతాబాద్ నూతన ఎస్సైగా రవి గౌడ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్17): ప్రస్తుతం ఉన్న ఎస్సై శ్రీశైలం వికారాబాద్ కు బదిలీ కావడంతో ప్రస్తుతం దోమ మండలంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రవి గౌడ్ దౌల్తాబాద్ కి బదిలీ అయ్యారు గతంలో కొడంగల్ లో ఎస్సైగా విధులు నిర్వహించారు. దౌల్తాబాద్ నూతన ఎస్సైగా ఈరోజు బాధితులు చేపట్టారు.

## రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు మహమ్మద్ ఆలీ షబ్బీర్ కి బక్రీద్ శుభాకాంక్షలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17: బక్రీద్ పర్వదిన సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాయుమ్ గారిని మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు ఇలియాస్ గారిని కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫుల్ సింగ్ ప్రభాకర్ రాజు ప్రకాష్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## పిసిసి పదవి సురేష్ షేట్కారుకు ఇవ్వాలి



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 17: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం పిసిసి పదవి సురేష్ షట్కార్కు ఇవ్వాలి కంగ్టి మండల పిఎసిఎస్ అధ్యక్షులు మారుతి రెడ్డి కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయా న అభిమానులు మండల ప్రజలు తమ అభిమాన నాయకులు శెట్కార్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేసిందని. తమ పదవి త్యాగానికి సిద్ధమైన నాయకుడని వారన్నారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా పేరుపొందిన వ్యక్తి కాబట్టి హై కమాండ్ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే. ఎపిఎ అధ్యక్షులు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు విన్నపం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మారుతి రెడ్డి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు జీవన్. ఉప సర్పంచ్ గోపాల్ నెంబర్ పాండు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# పింఛన్ పెంపు ఏమయే.. ?

### – నిరాటంకంగా ఇచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం
### – 100 రోజుల్లోనే ఇస్తామని 6నెలలైనా ఊసెత్తని కాంగ్రెస్

తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 17: కౌటాల : 'రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తం' అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు.44 లక్షల మందికి పైగా లబ్ధిదారులు దివ్యాంగులు దాదాపు 5 లక్షల మంది 'రెండువేల రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగువేలకు పెంచి ఇస్తం' అని ఆశపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, అమలుపై ఎలాంటి శ్రద్ధ పెట్టినట్టు కనిపించడం లేదు. వంద రోజుల్లోనే హామీని అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు గడుస్తున్నా ఊసెత్తడం లేదు. ఎప్పుడెప్పుడు పెరిగిన పింఛను అందుకుందామా? అని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తుంటే పాత పద్ధతిలోనే పైసలు వేసి 'చెయ్యి'చ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా రూ.2 వేల పింఛన్‌ను రూ.4వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ప్రకటించింది. రూ.4వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని చెప్పింది. ఈ హామీలను 100 రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి ఇప్పటికి 180 రోజులైంది. రాష్ట్రంలో అన్నిరకాల పింఛన్ల లబ్ధిదారు లు మొత్తం 44లక్షల మంది ఉన్నారు. వీరంతా పెరిగిన పింఛన్ ఎప్పుడు అందుతుందా? అని ఎదురు చూస్తున్నారు. వీరిలో దాదాపు గా ఐదు లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. మిగతావారిలో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గౌడ, హెచ్ఐవీ, బోధకాలు బాధితులు, డయాలసిస్ రోగులు ఉన్నారు.

### నిరాటంకంగా ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం

సమాజంలో నిస్సహాయులుగా ఉన్న వారికి అండగా ఉండాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొదట పింఛన్‌ను రూ.వెయ్యికి పెంచి అందించింది. రెండో టర్మ్‌లో 2,000కు పెంచింది. 2014 నవంబర్‌లో ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రారంభించి కరోనా లాంటి కష్టకాలంలోనూ నిరాటంకంగా అందించింది. ప్రారంభంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, హెచ్ఐవీ బాధితులు, చేనేత కార్మికులు,కల్లుగీత కార్మికులకు పింఛన్లు అందజేసింది. 2015 మార్చి బీడీ కార్మికులకు, 2017 ఏప్రిల్ నుంచి ఒంటరి మహిళలకు, 2018 ఏప్రిల్‌ని ఫైలేరియా బాధితులకు, 2022 ఆగస్టు నుంచి డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను వర్తింపజేసింది. త్వరలోనే పింఛన్ల చెల్లింపునకు సిద్ధమవున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పాత విధానంలోనే వెళ్లేందుకు యోచిస్తున్నట్టు సమాచారం. 44లక్షల మంది లబ్ధిదారులకు పింఛను ఇవ్వాలంటే నెలకు సగటున వెయ్యి కోట్ల చొప్పున ఖర్చవుతుందని, ఇప్పుడా మొత్తా న్ని రెట్టింపు చేయడం వల్ల మరో వెయ్యి కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు. కొత్తగా అసరా పింఛను కోసం ప్రజాపాలనలో చేసిన దరఖాస్తు లన్నీ అటకెక్కినట్టు తెలుస్తున్నది. ఉన్న పింఛన్లను పెంచి ఇవ్వడంపైనే దృష్టిపెట్టని ప్రభుత్వం, కొత్తవి ఎలా ఇస్తుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొసన్కార్



**కోసన్కార్ అనిల్ ,వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు**

అనిల్, కౌటాల వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చదువుకున్న వికలాంగులకు ఉద్యోగ అవకాశాలు లేవు.

2016 వికలాంగుల చట్టం అమలు పరచడం లేదు. రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలలో ఉపాధి కల్పించడం లేదు. సదరం శిబిరాలు సరిగ్గా నిర్వహించడం లేదు.పుట్టుకతో వికలాంగులు ఉన్న వారికి సదరం సర్టిఫికెట్ మంజూరు చెయ్యకుండా జిల్లా అధికారులు వ్యవహా రిస్తున్నారు.

# గల్ఫ్ ఏజెంట్ చేతిలో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న సుద్దాల చిన్న సాయిలు

**– కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు**

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 17: అన్నారంలో గల్ఫ్ బాధితుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన సుద్దాల చిన్న సాయిలు వయసు 46 సంవత్సరాలు గల్ఫ్ ఏజెంట్ చేసిన మోసంతో వారి వ్యవసాయ భూమి దగ్గర చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థుల కథనం ప్రకారం సుద్దాల చిన్న సాయిలు బిహ్రెయిన్ వెళ్లడానికి పోసానిపేట గ్రామానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ పళ్లెం భరత్ కు కంపెనీ వీసా కొరకు 1లక్ష 50 వేల రూపాయలు చెల్లించాడు.నెలలు గడుస్తున్నా ఇప్పటికీ బహ్రెయిన్ పంపక పోవడంతో కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో అప్పుల బాధ భరించలేక ఎవరికి చెప్పలేక చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పూర్తిగా డబ్బులు ముట్టిన కూడా దేశం పంపక ఎన్నిసార్లు అడిగినా ఏజెంట్ భరత్ స్పందించకుండా తప్పించుకొని తిరగడం ద్వారా అప్పుల బాధ భరించలేక చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇదే గ్రామానికి చెందిన ఇద్దరి యువకుల దగ్గర దుబాయికి కంపెనీ వీసా పైన పంపిస్తానని చెప్పి ఒక్కొక్కరి దగ్గర 80 వేల రూపాయలు చొప్పున ఇద్దరు యువకుల దగ్గర కలపి 1లక్ష 60 వేల రూపాయలు తీసుకొని వారిని కంపెనీ వీసా కాకుండా టూరిస్ట్ వీసా పైన పంపించాడు. గత 20 రోజుల క్రితం రామారెడ్డి పోలీస్ స్టేషన్లో పళ్లెం భరత్ పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగింది.ఇలాంటి బ్రోకర్ ఏజెంట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇలాంటి బ్రోకర్ ఏజెంట్ ను నమ్మి మోసపోయి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇలాంటి వారి పైన చర్యలు తీసుకొని వారి పైన కఠినమైన చర్యలు తీసుకొని అన్నారం గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు. ఇంకో రెండు ప్రాణాలు బలికాకముందే జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సుద్దాల చిన్న



సాయిలు కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. డబ్బులు తీసుకొని మోసం చేస్తున్న ఏజెంట్ భరత్ పైన కఠినమైన చర్యలు తీసుకొని మృతి చెందిన సాయిలు కుటుంబనికి న్యాయం చేయాలని కోరారు.

# మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవితకు సన్మానం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,17 : కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవితను పట్టణానికి చెందిన కిస్మత్ బీడీ అధినేత కుమార్తె కాంగ్రెస్ నాయకురాలు చింత రూపాలత అశోక్ దంపతులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచ్చ కవితను మహిళల పట్ల శ్రద్ధ వహించి, మహిళలకు ఏ సమస్య వచ్చిన ముందుండి వారి సమస్యల పరిష్కారాలకు కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ఎంతో మంది మహిళలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, అలాంటి మహిళల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని మచ్చ కవితను కోరారు. అనంతరం మచ్చ కవిత మాట్లడుతూ పట్టణంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కోర్ట్ ఆవరణలో గల ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ చేసి అందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి

**– మహమ్మద్ అలీ షబ్బీర్**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా జూన్ 17: ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వమానవాళికి అందిస్తున్నదని తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు సకల మతవిశ్వాసాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాతో ప్రార్థించానని అన్నారు తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగాలని అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్, 17 : పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కౌన్సిలర్లు సంఘ లింగం, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, నాయకులు ఎంబేరి సత్యనారాయణ, ఖయ్యూమ్, రిజ్వాన్, రియాజ్, ఏ.ఆర్ అక్బర్, సైఫుద్దీన్, పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, మేదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్, ముక్కెర రాజేష్, సదుల వెంకటస్వామి, ఎడ్ల రమేష్, చిట్యాల లక్ష్మీనారాయణ, చిట్యాల అశోక్, రసూల్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో విద్యార్థిని మృతి



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 17: సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బగూడా కాలనీకి చెందిన ఎల్ములే వరలక్ష్మి (12) సోమవారం ఇంట్లో ఉన్న కూలర్ తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. విద్యార్థిని సిర్పూర్ లోని కస్తూర్బా పాఠశాలలో చదువుతోంది. ఎల్ములే గజానన్ కు నలుగురు సంతానం కాగా వరలక్ష్మి మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. రెండు మూడు రోజులైతే పాఠశాలకు వెళ్లేధని కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. విద్యార్థి మృతి చెందటం తో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నైట్స్ లేటుగా తింటే బరువు పెరుగుతారా.. నిపుణులు ఏమంటున్నారు..?



కాలంతోపాటే మనుషుల ఆహారపు అలవాట్లు మారిపోయాయి. దాంతో అనారోగ్య సమస్యలతో బాధపడే వారి సంఖ్య కూడా పెరిగిపోయింది. సమయానికి భోజనం చేయక, సమయానికి నిద్రపోక ఎన్నో రకాల సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. చాలామంది అర్ధరాత్రిపూట తినడానికి రోడ్లపైకి వస్తారు. వారికి తగ్గట్టుగానే రాత్రిపూట టిఫిన్స్, భోజనాలు అందుబాటులో ఉంటున్నాయి. ఇలా లేట్ నైట్స్ తిని, లేట్ నైట్స్ నిద్రపోవడం ఎన్నో అనారోగ్యాలకు దారితీస్తుంది. ఈ విధంగా రాత్రిపూట ఆలస్యంగా తినడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. చాలామందికి రాత్రి ఆలస్యంగా తింటే బరువు పెరుగుతారనే భావన ఉంటుంది. అయితే బరువు పెరగడానికి, లేట్ నైట్ ఆహారం తీసుకోవడానికి సంబంధం లేకపోయినా.. అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం మాత్రం ఉంది. లేట్ నైట్ భోజనంతో కలత నిద్ర, అజీర్తి లాంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి రాత్రి పడుకోవడానికి కనీసం రెండు గంటల ముందు భోజనం చేయడం మంచిది. బరువు పెరగకూడదంటే మూడు పూటలూ కడుపునిండా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. కొంతకొంత వ్యవధి ఇచ్చి కొద్దికొద్దిగా తినడం మంచిదని అంటున్నారు. ఆహారం కొద్దిగా తీసుకుని, అందులో పోషకాలు మెండుగా ఉండేలా చూసుకుంటే ఆరోగ్యానికి మంచిదని తెలుపుతున్నారు. అదేవిధంగా డీటాక్స్ డైట్ తీసుకోవడంవల్ల శరీరం నుంచి విష పదార్థాలు తొలగిపోతాయని చెబుతుంటారు. అలాగే రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగాలని సూచిస్తున్నారు.

# పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో నగదు అందజేత



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 17 : బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన యువకుడు బండిపెల్లి శ్రీనివాస్ గతంలో బైక్ అదుపు తప్పి, రోడ్డు ప్రమాదానికి గురై మరణించడం జరిగింది. ఇతను బెజ్జంకి శ్రీ లక్ష్మినరసింహ స్వామి పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా ఉండి 7,000 రూపాయలు పొదుపు డబ్బులు కట్టినాడు. కావున ఆదివారం రోజున పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో బండిపెల్లి శ్రీనివాస్ తల్లి బండిపెల్లి అంజవ్వ కు అతనికి సంబంధించిన పొదుపులు, బోనస్, వడ్డీ, క్లెయిమ్ లు అన్ని కలిపి 67,869 రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పొదుపు సమితి అధ్యక్షులు పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సంఘం అధ్యక్షులు సంగ రవి, ఉపాధ్యక్షులు వాసిమల్ల రమేష్, పాలకవర్గ సభ్యులు వడ్లూరి సాయిలు, దూమాల మహేష్, తాడిచెట్టు భూమయ్య, బొనగం నర్సయ్య, బోనగిరి లింగయ్య , వడ్లూరి శ్రీనివాస్, మల్లేశం గణకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 17 : బెజ్జంకి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు ఆదివారం రోజున మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, వారి క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందజేశారు. మండలం లోని 85 మంది లబ్ధిదారులకు 85,09,860 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ , మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, నాయకులు పులి కృష్ణ, రావుల నర్సయ్య, శీలం నర్సయ్య, పులి రమేష్ గౌడ్, భైర సంతోష్, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, రెవిన్యూ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్లైసిల్ పత్తి విత్తనాలు పట్టివేత




తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 17: దహెగాం మండలం లోని హత్తిని గ్రామంలో 124 కిలోల పత్తి విత్తనాలు పట్టుకొన్నట్టు ఎస్సై కందూరి రాజు తెలిపారు. అయున తెలిపిన వివరాల ప్రకారం హత్తినిలో తమకు అందిన సమాచారం మేరకు హత్తిని గ్రామంలో తాళ్లపల్లి మనోజ్ రావు ఇంట్లో బండి సింహాద్రి అనే వ్యక్తి 124 కిలోల గ్లైసిల్ పత్తి విత్తనాలను ట్రాక్టర్లో లోడ్ చేస్తుండగా పట్టుకొని విచారించగా తాళ్లపల్లి మనోజ్ రావు తరలించమన్నట్లు తెలిపాడన్నారు. ఇన్చార్జి ఏవో రాజులు నాయుడు ఫిర్యాదు మేరకు తాళ్లపల్లి మనోజ్ రావ్, బండి సింహాద్రి లపై కేసు నమోదు చేసి, విత్తనాలు సీజ్ చేసినట్టు తెలిపారు. వాటి విలువ రూ. 3,10,000 ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు.

# వేగంగా దూసుకెళుతున్న గూడ్స్ రైలు.. ట్రాక్‌పై సింహాల గుంపు!



గాంధీనగర్: ఒక్కోసారి చిన్నపాటి నిర్లక్ష్యం వందల మంది ప్రాణాలను తీస్తుంది. కానీ.. సమయస్ఫూర్తి.. కొన్ని ప్రాణాలను నిలబెడుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం చేసుకున్న రోజే.. ఒక లోకోపైలట్ సమయస్ఫూర్తి ప్రదర్శించిన ఘటన గుజరాత్‌లో వెలుగులోకి వచ్చింది. ఆయున చేసిన పనికి సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. పిపావావ్ పోర్టు సమీపంలో దాదాపు పది సింహాలు ట్రాక్‌పై ఉన్నాయి. ఆ సమయంలో అటువైపు గూడ్స్ రైలు ఒకటి వేగంగా వస్తున్నది. వెంటనే అప్రమత్తమైన లోకోపైలట్ ముఖేశ్ కుమార్ మీనా.. రైలు ఆ సింహాల మీద నుంచి వెళ్లిపోకుండా ఆపేందుకు ఎమర్జెన్సీ బ్రేకులు వేశాడు. సింహాలు వాటంతట అవే పట్టాల మీద నుంచి పక్కకు వెళ్లిపోయేదాకా ఓపికతో ఉన్న మీనా.. అవి పూర్తిగా వెళ్లిపోయాయని నిర్ధారించుకున్న తర్వాతే రైలును ముందుకు నడిపాడని పశ్చిమ రైల్వే అధికారులు తెలిపారు. లోకోపైలట్ సమయస్ఫూర్తిని అధికారులు మెచ్చుకుని, శుభాకాంక్షలు తెలిపారు. టార్చ్‌లైట్ వెలుగులో మీనా తీసిన వీడియోల్లో సింహాలు రైలు పట్టాలపై నడుచుకుంటూ వెళుతూ.. దట్టమైన పొదల్లోకి వెళ్లిపోయాయి. గత కొన్నేళ్లలో పిపావావ్ పోర్టును కలిపే రైలు మార్గంలో అనేక సింహాలు రైళ్లు ఢీకొనడంతో మృత్యువాత పడ్డాయి. అదే సమయంలో లోకోపైలట్‌లో అప్రమత్తంగా వ్యవహరించడంతో ఇదే మార్గంలో దాదాపు 83 సింహాలు సురక్షితంగా పట్టాలు దాటాయని 2022లో పశ్చిమ రైల్వే ఎక్స్‌లో (అప్పటి ట్విట్టర్) తెలిపారు. ఇందకోసం కొన్ని సమయాల్లో కొద్ది గంటలపాటు రైళ్లను నిలిపివేసిన సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.

# తిమ్మాయపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 17 : బెజ్జంకి మండలం లోని తిమ్మాయపల్లి గ్రామంలో ఆదివారం రోజున గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనమెత్తికొని డప్పు చప్పుళ్లతో, శివసత్తుల పూనకాలతో, బైండ్ల వారి ఆట, పాటలతో పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వారికి నైవేద్యం, పసుపు, కుంకుమ, ఓడి బియ్యం సమర్పించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో, బంధు, మిత్రులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రెడ్డి, ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండల మేదర (మహేంద్ర) సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 17 : బెజ్జంకి మండల కేంద్రములో ఆదివారం రోజు మేదరి (మహేంద్ర) కుల సంఘం సమావేశం బొమ్మిడి భీమయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మేదర సంఘం మండల నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బొమ్మిడి రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా అలిపిరెడ్డి శంకర్, కోశాధికారిగా బొమ్మిడి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా బొమ్మిడి సాయి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా అలిపి రెడ్డి శ్రీనివాన్, బొమ్మిడి సంతోష్, బొమ్మిడి నితీష్, బొమ్మిడి సాయి వర్ధన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోగ్యం

# రుచికే కాదు; ఆరోగ్యానికీ మంచిదే!



కూరలూ, వేపుళ్లూ వండేటప్పుడు తాలింపులో కాస్త ఇంగువ వేయడం చాలామందికి ఒక అలవాటు. సాధారణంగా అదనపు రుచీ, వాసన కోసం ఉపయోగించే ఇంగువలో శరీరానికి మేలు చేసే ఆరోగ్య పోషకాలూ ఉన్నాయి. ఇంగువలో ఉండే క్యాల్షియం, ఫాస్ఫరస్, ఇనుము, కెరోటిన్, బి-విటమిన్‌లు శరీరానికి మేలు చేస్తాయి. ఇంగువకి రోగ నిరోధకశక్తి ఎక్కువ. గర్భ నిరోధకంగా వాడుకలో ఉన్న ఇంగువ రుతు సమస్యల్ని తగ్గిస్తుంది. అందుకే బాలింతలకు ఇచ్చే ఆహారంలో ఇంగువను ముఖ్యపదార్థంగా వాడతారు. అజీర్తితో బాధపడేవారు కూరల్లో కొంచెం ఇంగువ వేసుకొని, తీసుకోవడంవల్ల మంచి ఫలితం ఉంటుంది. కడుపులో మంట, అన్నం అరగకపోవడం వంటి సమస్యలు దూరమవుతాయి. గ్లాసు నీళ్లలో లేదా మజ్జిగలో చిటికెడు ఇంగువ పొడి వేసుకుని తాగినా జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగవుతుంది. చెంచా తేనెలో కొద్దిగా ఇంగువ, సన్నగా తరిగిన అల్లం ముక్కలూ చేర్చి, తీసుకొంటే గొంతు మంట తగ్గుతుంది. జలుబూ, దగ్గూ అదుపులోకి వస్తాయి. శ్వాసకోశ సంబంధిత సమస్యలూ తగ్గుతాయి.

క్యాబేజీ, బంగాళాదుంప వంటివి తిన్నప్పుడు కడుపులో గ్యాస్ చేరుకుని, ఇబ్బంది పెడుతుంది. ఈ సమస్య బాధించకుండా ఉండాలంటే ఇవి వండేటప్పుడు చిటికెడు ఇంగువ వేస్తే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక రక్తపోటును అదుపులో ఉంచే పోషకాలు ఇంగువలో ఉన్నాయి. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల వైరల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. ఆస్తమాతో బాధపడేవారు ఇంగువను తీసుకోవడం వల్ల సమస్య అదుపులో ఉంటుంది. మానసిక సమస్యలు, ఒత్తిళ్ల కారణంగా శరీరంలో విడుదలయ్యే హానికారక హార్మోన్లతో పోరాడే శక్తి ఇంగువలోని పోషకాలకు ఉంటుంది.

# లోయర్ బ్యాక్ పెయిన్ నివారించే రెమెడీస్

నడుంనొప్పి లేదా వెన్నునొప్పి అనేది అన్ని వయస్సుల వారు ఎదుర్కొనే అత్యంత సాధారణమైన శారీరిక పరిస్థితిగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది తమ జీవితంలో ఏదో ఒక సమయంలో వెన్నునొప్పి సమస్యను ఎదుర్కోక తప్పదు. ఈరోజులలో కొన్ని కష్టమైన దైనందిక కార్యకలాపాలు మరియు పని ఒత్తిడులు కూడా వెన్నునొప్పికి గల ప్రధానమైన కారణాలలో ముందు వరసలో ఉన్నాయి. ఒత్తిడి, సరైన ఆహారం తీసుకోకపోవడం, కండరాల ఉద్రిక్తత, వ్యాయామం చేయకపోవడం, శరీర భంగిమలు సరిగ్గా లేకపోవడం, అధిక శరీర బరువు మరియు శ్రమతో కూడిన పనులు వంటి అనేక కారణాల వలన కూడా ఈ వెన్నునొప్పి రావొచ్చు. వెన్నునొప్పి యొక్క సాధారణ లక్షణాలుగా, వెన్నెముక ప్రాంతంలో దృఢత్వాన్ని కలిగి ఉండటం, వీపు కింది భాగంలో లేదా పిరుదుల భాగంలో దీర్ఘకాలిక నొప్పి, మంచం మీద పడుకోవడం కష్టంగా ఉండటం, ఎక్కువ కాలం నిలబడలేకపోవడం, మరియు ఒకచోట స్థిరంగా కొద్దిసేపు కూడా కూర్చొనలేకపోవడం వంటివిగా ఉంటాయి. ఈ ఆరోగ్య సమస్యను పట్టించుకోని పక్షంలో., ఇది భవిష్యత్తులో ఇతర తీవ్రమైన అనారోగ్య మరియు దీర్ఘకాలిక సమస్యలకు కారణం కావొచ్చు. అయితే, వెన్నునొప్పికి చికిత్స చేయడం చాలా సులభతరం మరియు తక్షణ ఉపశమనం కోసం వెన్నునొప్పికి అనేకరకాల సహజ నివారణా పద్ధతులు కూడా మనుగడలో ఉన్నాయి. మరిన్ని వివరాల కోసం వ్యాసంలో ముందుకు సాగండి.



మూలికలు : అట్రుపాల లేదా ఆరళి అనే పేరు కలిగిన "ఇండియన్ విల్లో" చెట్టు బెరడు, మరియు డెవిల్స్ బాక్ బోన్ అని పేరుగల మూలికలు శోథ నిరోధక గుణాలను కలిగి ఉంటాయి. ఇవి వెన్నునొప్పి ఉపశమనానికి ఉపయోగకరంగా ఉంటాయని చెప్పబడుతుంది. తెల్లని ఇండియన్ విల్లో చెట్టు బెరడులో సాలిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది శరీరంలోకి చేరిన తర్వాత సాలిస్లిక్ ఆమ్లంగా మారుతుంది. ఈ ఆమ్లం, నొప్పి మరియు వాపు నుండి ఉపశమనం కలిగించడంలో ఉత్తమంగా సహాయం చేస్తుంది. డెవిల్స్ బాక్ బోన్ చెట్టులో హార్పగోసైడ్స్ అనే రసాయన సమ్మేళనాలు ఉంటాయి, ఇవి కూడా అత్యుత్తమ శోథ నిరోధక గుణాలను కలిగి ఉంటాయని చెప్పబడుతుంది.

క్యాప్సైసిన్ : క్రీమ్ మిర్చిలో క్యాప్సైసిన్ అనే క్రియాత్మక పదార్థం ఉంటుంది. ఇది నొప్పిని కలిగించే ఒక రకమైన న్యూరోకెమికల్ ను తగ్గించడానికి ఉత్తమంగా చెప్పబడుతుంది. దీనిలో అత్యుత్తమంగా అనాల్జెసిక్ ప్రభావాలు కూడా ఉంటాయని కూడా చెప్పబడుతుంది. దీర్ఘకాలిక నొప్పుల చికిత్సలో క్యాప్సైసిన్ ప్రభావశీలతను కొన్ని అధ్యయనాలు కూడా చూపించాయి. గమనిక: క్యాప్సైసిన్ క్రీమ్ అప్లై చేయడానికి ముందు వైద్యులను సంప్రదించడం మేలు.

వెల్లుల్లి : వెల్లుల్లి ఒక సాధారణ వంటింటి సుగంధ ద్రవ్యంగా మనందరికీ సుపరిచితమే. దీనిలోని శోథ నిరోధక లక్షణాలు వెన్నునొప్పి చికిత్సలో ఉత్తమంగా సహాయపడుతుంది. ఇది అల్లిసిన్ అనే సహజ సమ్మేళనాన్ని కూడా కలిగి ఉంటుంది. క్రమంగా ఒక పెయిన్ కిల్లర్ వలె పనిచేస్తుంది కూడా. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ ఉదయాన్నే రెండు లేదా మూడు వెల్లుల్లి రెబ్బలను తినడం మూలంగా వెన్నునొప్పి తగ్గడంలో అత్యుత్తమంగా సహాయపడుతుంది.

అల్లం : అల్లం మన వంటింటిలో కనిపించే మరొక ఉత్తమ సుగంధ ద్రవ్యంగా చెప్పబడుతుంది. ఇది కూడా వెన్నునొప్పి ఉపశమనానికి సహాయపడే శోథ నిరోధక సమ్మేళనాలను కలిగి ఉంటుంది. అసౌకర్యం మరియు నొప్పిని తగ్గించడానికి, మీ వంటలలో అల్లాన్నితరచుగా ఉపయోగించండి లేదా ప్రతిరోజూ అల్లం టీ త్రాగవచ్చు.

హాట్ అండ్ కోల్డ్ కంప్రెస్ : ది జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ డయాగ్నస్టిక్ రీసెర్చ్ లో ప్రచురించిన ఒక అధ్యయనంలో, తక్కువ స్థాయిలోని వెన్నునొప్పికి చికిత్స చేయడంలో హాట్ అండ్ కోల్డ్ కంప్రెస్ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుంది అని చెప్పబడింది. మీ వెన్ను బెణికినప్పుడు లేదా నొప్పికి గురైనప్పుడు ఐస్ ప్యాక్ వంటి కోల్డ్ కంప్రెస్ లు లాభదాయకంగా ఉంటాయి. ఇది వెన్నునొప్పికి ఒక న్యూబింగ్ ఎఫెక్ట్ అందిస్తుంది. హీటింగ్ ప్యాడ్ లు లేదా వేడినీరు వంటి హీట్ కంప్రెస్ లు గట్టిపడినమైన లేదా బిగుసుకున్న కండరాలకు ఉపశమనాన్ని అందిస్తాయి. ఒక ఐస్ ప్యాక్ అప్లై చేస్తే 20 నిముషాల కంటే ఎక్కువ అప్లై చేయకూడదని గుర్తుంచుకోండి. నొప్పిని బట్టి రోజులో సాధ్యమైనంత వరకు వేడి లేదా కోల్డ్ కంప్రెస్ అప్లై చేయవచ్చు.

# కొవ్వుని కరిగించే ఆహారం

వ్యాయామంతోపాటు.. పదార్థాల ఎంపికలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. అప్పుడే శరీరంలో పేరుకొన్న అధిక కొవ్వు తగ్గుతుంది. ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది. చూడచక్కని రూపం మన సొంతమవుతుంది. అవేంటో చూడండి మరి.

క్యారెట్:క్యారెట్ శరీరంలోని చెడుకొవ్వు నిల్వలను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. కొలెస్ట్రాల్ శాతమూ అదుపులో ఉంటుంది. పీచుపదార్థాన్ని అందించే ఈ కాయగూరను వారంలో ఎక్కువసార్లు తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు నేరుగా తినే ప్రయత్నం చేయండి.

గుడ్లు: శరీరానికి అవసరమైన పోషకాలే కాదు.. ఇందులోని విటమిన్ 'బి12' కొవ్వు కారకాలతో పోరాడుతుంది. ఫలితంగా కొవ్వుకరిగిస్తుంది.

పసుపు: వంటకాల్లో నిత్యం వేసే చిటికెడు పసుపుతో కలిగే మేలు అంతాఇంతా కాదు. యాంటీబాక్టీరియల్ సుగుణాలున్న పసుపుతో శరీరంలో నిల్వ ఉన్న వ్యర్థ కొవ్వు కరుగుతుంది. అదనంగా కొన్ని రకాల క్యాన్సర్ల తీవ్రతను తగ్గించే గుణం పసుపు సొంతం. కాలేయంలో చేరిన వ్యర్థ పదార్థాలను వెలుపలికి నెట్టివేస్తుంది. నాళాల్లో రక్తప్రసరణ వేగవంతం అయ్యేందుకు తోడ్పడుతుంది. దాంతో గుండె ఆరోగ్యానికీ మేలు జరుగుతుంది.



కరివేపాకు:కొవ్వు శాతాన్ని తగ్గించడమే కాదు.. అదనంగా పేరుకోకుండా చేసే శక్తి కరివేపాకు రెమ్మల సొంతం. శరీరంలోని వ్యర్థాలనూ బయటకు పంపివేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌నూ కరిగిస్తుంది. అందుకే ఊబకాయంతో బాధపడేవారు ప్రతిరోజూ కరివేపాకును ఏదో ఒక రూపంలో తప్పనిసరిగా తీసుకోవాలంటూ సూచిస్తున్నారు నిపుణులు.

ఆవనూనె: ఇతర నూనెలతో పోల్చుకుంటే ఆవనూనెలో శాచురేటెడ్ ఫ్యాట్ చాలా తక్కువ. దాంతో శరీరంలో అధిక కొవ్వు చేరదు. అంతేకాదు ఈ నూనెలో ఫ్యాటీ ఆమ్లాలు, ఓలిక్, లినోలిక్ ఆమ్లాలు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఈ నూనెలోని యాంటీఆక్సిడెంట్లు హృద్రోగాలను దూరం చేస్తాయి. అందుకే ఆవనూనెను తరచూ తీసుకోవాలి.

క్యాబేజీ: ఉడికించిన క్యాబేజీలో కొవ్వుశాతం చాలా తక్కువగా ఉంటుంది. తరచూ క్యాబేజీ తినడం వల్ల శరీరంలో ఫ్రీ రాడికల్స్ చేరవు. కొన్నిరకాల క్యాన్సర్ల ప్రమాదమూ తగ్గుతుంది. కండరాల దృఢత్వమూ సొంతమవుతుంది. రక్తాన్ని శుద్ధిచేయడం.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచడం.. ఇలా శరీరానికి ఎన్నో విధాల మేలుచేస్తుంది క్యాబేజీ.

మొలకెత్తిన పెసలు: వీటిలో ఎ, బి, సి, ఇ విటమిన్లు, ఖనిజ లవణాలు, కాల్షియం, ఇనుము, పొటాషియం.. మాంసకృత్తులు, పీచు.. వంటివెన్నో పోషకాలు లభిస్తాయి. కొవ్వును కరిగించడంతోపాటు.. శరీర బరువును అదుపులో ఉంచుతాయి మొలకెత్తిన పెసలు. అలాగే చాలా త్వరగా జీర్ణమవుతాయి కూడా. పైగా వీటిలో కొవ్వుశాతం చాలా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ శాతమూ అదుపులో ఉంటుంది. అందుకే వీటిని రోజూ తీసుకోవాలి.

తేనె: పంచదారతో పోలిస్తే.. తేనెలో కెలొరీలు అధికంగా ఉన్నా.. వేడినీటితో కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకొన్న కొవ్వు కరుగుతుంది. క్రమంగా బరువూ తగ్గుతాం. అలాగే తేనె, నిమ్మరసం, దాల్చినచెక్క.. కలిపి తీసుకోవడం వల్ల శరీర బరువులో ఎంతో తేడా ఉంటుంది. ఊబకాయం ఉన్నవారు వంటకాల్లో బెల్లం, పంచదారకు బదులు తేనెను వాడితే మంచిది. ఏం చేయాలంటే.. గ్లాసుడు గోరువెచ్చటి నీటిలో చెంచా తేనె, కలిపి పరగడుపున తీసుకుంటే ఎంతో మార్పు ఉంటుంది.

గ్రీన్‌టీ: అధికబరువు తగ్గేందుకు ఆహారాన్ని జాగ్రత్తగా ఎంచుకునేవారు.. గ్రీన్‌టీ తప్పనిసరిగా తాగాలి.. ఇందులో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. శరీరంలో అధిక కలొరీలను తగ్గించడమే కాదు.. దృఢమైన ఆరోగ్యాన్నీ అందిస్తుంది గ్రీన్‌టీ.

# తిండితోనే బరువుకు కళ్లెం!



వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి. ముల్లును ముల్లుతోనే తీయాలి. బరువును తిండితోనే కట్టడి చేయాలి! విచిత్రంగా అనిపించినా ఇది ముమ్మాటికీ నిజం. ఎందుకంటే నెమ్మదిగా భోజనం చేసేవారికి ఊబకాయం వచ్చే అవకాశం తగ్గుతున్నట్టు జపాన్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది మరి. సాధారణంగా మనం భోజనం చేస్తున్నప్పుడు 'కడుపు నిండింది. ఆకలి తీరింది. ఇక తినటం చాలించాలి' అనే సంకేతాలు మెదడుకు చేరటానికి సుమారు 20 నిమిషాలు పడుతుంది. అదే వేగంగా భోజనం చేశామనుకోండి. కడుపు నిండిందనే సంకేతాలు మెదడుకు అందే లోపే అవసరమైన దానికన్నా ఎక్కువ తినేసి ఉంటామన్నమాట.

కాబట్టి నెమ్మదిగా.. కనీసం 30 నిమిషాల సేపు భోజనం చేయటం మంచిదని పరిశోధకులు సూచిస్తున్నారు. ఒక్కో ముద్దను 15-30 సార్లు బాగా నమిలి తినటం ద్వారా నెమ్మదిగా భోజనం చేసినట్టి అవుతుంది. అంతేకాదు, పోషకాలు కూడా బాగా ఒంట పడతాయి.

# ఆకట్టుకునే డైనింగ్

అందంగా అలంకరించిన డైనింగ్ టేబుల్ ఇట్టే మనసు దోచేస్తుంది. ఇంటికి వచ్చిన అతిథులు, బంధువుల చూపు తిప్పుకోనీయకుండా చేస్తుంది. అయితే డైనింగ్ టేబుల్ అలంకరణ అంత సులువేమీ కాదు. టేబుల్‌పై అమర్చుకునే క్లాత్ నుంచి లైటింగ్ వరకు ప్రతి వస్తువు అమరికలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. టేబుల్ క్లాత్‌లతో అలంకరించిన డైనింగ్ టేబుల్ ఆకర్షణీయంగా కనిపిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాకుండా టేబుల్‌పై గీతలు పడకుండా క్లాత్ కాపాడుతుంది. ప్రస్తుతం క్లాత్‌లలో అనేక రకాలు అందుబాటులో ఉన్నాయి. కాటన్, సిల్క్, రేయాన్, జూట్, పాలిస్టర్‌లలో అభిరుచిని బట్టి ఎంపిక చేసుకోవచ్చు. టేబుల్ క్లాత్‌లు అనేక రకాల డిజైన్లలో లభిస్తున్నాయి. ప్రింటెడ్, డిజైనర్, ప్లెయిన్, ఎంబ్రాయిడరీ వర్క్ చేసిన క్లాత్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. డైనింగ్‌టేబుల్ పైకి ఎక్కువగా కాటన్ క్లాత్‌ను ఉపయోగిస్తుంటారు. ఇది మన్నికైనదే కాకుండా సులభంగా ఉతుక్కోవచ్చు. పాలిస్టర్ టేబుల్ క్లాత్‌లకు కూడా డిమాండ్ బాగానే ఉంది. ఇవి పలు ఆకర్షణీయమైన రంగుల్లో లభిస్తున్నాయి. డైనింగ్ టేబుల్ అలంకరణలో మ్యాట్స్ పాత్ర కూడా కీలకమే. టేబుల్ మ్యాట్స్ కొనుగోలు చేసేముందు ప్రధానంగా నాణ్యతను దృష్టిలో పెట్టుకోవాలి. మన్నికైన, ఆకర్షణీయంగా ఉన్న మ్యాట్స్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. ప్రస్తుతం మార్కెట్లో చాలా రకాల డిజైన్లు, రంగులలో ఉన్న టేబుల్ మ్యాట్లు అందుబాటులో ఉన్నాయి. సైజు, రంగు, డిజైన్‌ను బట్టి వీటి ధర ఉంటుంది. డైనింగ్ టేబుల్‌పై ఉండాల్సిన మరికొన్ని వస్తువులలో ముఖ్యమైనవి టేబుల్ రన్నర్స్. మంచి డిజైన్, ఆకర్షణీయమైన రంగుల్లో కాటన్, నారతో చేసిన టేబుల్ రన్నర్‌లు అందుబాటులో ఉన్నాయి. రంగుల్లో ఉన్న 'స్ట్రా టేబుల్ రన్నర్' అత్యంత ఆకర్షణీయంగా ఉంటుంది. మన్నికైనవి కావడం చేత 'జూట్ టేబుల్ రన్నర్స్'కి కూడా మంచి ఆదరణ ఉంది. వీటిని కూడా ఉపయోగిస్తే డైనింగ్ టేబుల్‌కు లగ్జరీ లుక్ వస్తుంది. డైనింగ్ టేబుల్‌కు క్యాండిల్స్ ప్రత్యేక ఆకర్షణగా చెప్పుకోవచ్చు. అయితే క్యాండిల్స్‌ను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాల్సి ఉంటుంది. కుర్చీలో కూర్చున్న వ్యక్తుల కన్నా ఎక్కువ ఎత్తులో క్యాండిల్ ఉండకూడదు. క్యాండిల్స్‌ను పెట్టుకోవడానికి డెకరేటివ్ క్యాండిల్ హోల్డర్స్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ మధ్య కాలంలో ఫ్లోటింగ్ క్యాండిల్స్‌ని ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటివల్ల డైనింగ్‌కు ప్రత్యేకమైన లుక్ వస్తుంది.



# అందానికి కీరదోస



కీరదోసకాయ తింటే శరీరంలో వేడి తగ్గిపోతుంది. కొవ్వుతో పాటు హైపర్‌టెన్షన్‌ను తగ్గించే గుణమున్న దోసతో చర్మ సౌందర్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. ఒక టేబుల్ స్పూన్ ఓట్‌మీల్‌ను, దోసకాయ తురుములో కలపాలి. అందులో మజ్జిగ, నిమ్మరసాలను ఒక్కో టేబుల్ స్పూన్ చొప్పున కలిపి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి పట్టించి పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. చల్లదనం కోసం ఈ ఫేస్ ప్యాక్‌ను అందరూ వేసుకోవచ్చు. ఆయిలీ స్కిన్ ఉన్నవారు: ఒక కప్పులో టేబుల్ స్పూన్ పసుపు, అర కప్పు కీర దోస గుజ్జు కలిపి పేస్ట్ చేసుకుని ముఖానికి రాయాలి. పదిహేను నిమిషాల తర్వాత కడిగేయాలి. కీరా గుజ్జుకు తగినంత పెరుగు కలిపి పేస్ట్ చేసుకుని ముఖానికి రాయాలి. కాసేపయ్యాక చన్నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. పొడి చర్మం ఉన్నవారు: కీర దోసకాయ గుజ్జులో టేబుల్ స్పూన్ ఓట్‌మీల్, తేనె కలపాలి. ఈ పేస్ట్‌ను ముఖంపై రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మృదువైన చర్మానికి: కీరా గుజ్జులో కొన్ని చుక్కల కలబంద జెల్ కలిపి ముఖానికి రాసుకుని పది నిమిషాల తర్వాత కడిగేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా, అందంగా తయారవుతుంది. చర్మం మెరుపునకు కీరా గుజ్జులో రెండు స్పూన్ల పెరుగు కలపాలి. ఈ ఫేస్‌ప్యాక్‌ను ముఖానికి రాస్తే చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. కీరా గుజ్జులో పుదీనా ఆకుల్ని కలిపి ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 20 నిమిషాల తర్వాత శుభ్రపరిస్తే చర్మం నిగనిగలాడుతుంది.

# టీకా.. భవిష్యత్తుకు భరోసా!

టీకా అంటే ఒక భరోసా. టీకా అంటే ఒక నమ్మకం. టీకా అంటే ఒక సంరక్షణ. జబ్బుల బారినపడకుండా కాపాడే మంచి తంత్రం, మంత్రం! జబ్బులు వచ్చాక బాధపడితే ఏం లాభం? అవి రాకుండా చూసుకోవటంలోనే ఉంది గొప్పతనం. ఇందుకు టీకానే ఉత్తమ మార్గం. జబ్బుల నివారణలో తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించటంలో టీకాలను మించిన మంచి కార్యక్రమం మరోటి లేదు. పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగేలా చూడటం ప్రతి ఒక్కరి కర్తవ్యం. ఇది వ్యక్తిగతంగానే కాదు.. సమాజానికీ దేశానికీ మేలు చేస్తుంది. నేటి బాలలే రేపటి పౌరులు. అందుకే చిన్న పిల్లల వైద్య విభాగం కేవలం చికిత్సకే (క్యూరేటివ్) పరిమితం కావటం లేదు. జబ్బులు రాకుండా చూడటానికి (ప్రివెంటివ్), పిల్లలు మంచి ఆరోగ్యంతో ఎదగటానికి (ప్రమోటివ్) కూడా అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఇలా అన్ని రకాలుగా పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగేలా చూడటంలో టీకాల పాత్ర చాలా కీలకం. క్షయ, కంఠసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతం, గవదబిళ్లలు, రుబెల్లా, న్యుమోనియా, కామెర్లు, పోలియో, విరేచనాలు.. ఇలా పిల్లలను ఉక్కిరిబిక్కిరి చేసే ఎన్నో రకాల జబ్బులకు టీకాలతో ఆదిలోనే ముకుతాడు వేయొచ్చు. పుట్టిన ప్రతి బిడ్డకూ టీకాలను పొందే అర్హత ఉందని, వాటిని ఇప్పించాల్సిన బాధ్యత పెద్దలదేనని తెలుసుకోవాలి. టీకా ఇస్తే బిడ్డ ఏడుస్తుందేమో, నొప్పి పుడుతుందేమో, జ్వరం వస్తుందేమో అని భయపడకుండా సార్వత్రిక టీకా కార్యక్రమంలో పేర్కొన్న అన్ని టీకాలను ఇప్పించాలి. ప్రభుత్వ కార్యక్రమంలో లేని మరికొన్ని టీకాలు ఇప్పించటమూ అవసరమే. కాబట్టి పిల్లలకు అవసరమైన టీకాల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరం.

మన చుట్టూ బోలెడన్ని బ్యాక్టీరియా, వైరస్‌లు తిరుగాడుతుంటాయి. ఇవి శరీరం మీద దాడి చేసినపుడు రకరకాల జబ్బులు (ఇన్‌ఫెక్షన్లు) తలెత్తుతుంటాయి. నిజానికి హానికారక సూక్ష్మక్రిముల నుంచి మన రోగనిరోధక వ్యవస్థ నిరంతం కాపాడుతూనే ఉంటుంది. అయితే కొన్నిసార్లు సూక్ష్మక్రిములు రోగనిరోధక వ్యవస్థను అధిగమించి తమ ప్రతాపాన్ని చూపొచ్చు. ఇది జబ్బులకు దారితీస్తుంది. దీనికి ప్రధాన కారణం హానికారక సూక్ష్మక్రిములను మన రోగనిరోధక వ్యవస్థ గుర్తించలేకపోవటం. మరి సూక్ష్మక్రిములను రోగనిరోధక వ్యవస్థ గుర్తించగలిగిలా చేయగలిగితే? సరిగ్గా టీకాలు చేసే పని ఇదే. హానికారక సూక్ష్మక్రిములు ఏవి? వాటిని ఎదుర్కోవటం, నిర్మూలించటం ఎట్లా? అనేవి రోగనిరోధక వ్యవస్థ గుర్తించటానికి టీకాలు తోడ్పడతాయి. ఇలా జబ్బుల బారినపడకుండా కాపాడతాయి.

నిజానికి టీకాల్లో ఉండేవి కూడా సూక్ష్మక్రిములే. కాకపోతే ఇవేవీ మనకు హాని చేయవు. సూక్ష్మక్రిములను నిర్వీర్యం చేసో.. చంపేసో లేదంటే వాటి భాగాలతోనో టీకాలను తయారుచేస్తారు. జీవించి ఉన్న సూక్ష్మక్రిములతో కూడినవి సజీవ (లైవ్) టీకాలు. సూక్ష్మక్రిములను నిర్వీర్యం చేసి వీటిని రూపొందిస్తారు. అందువల్ల ఇవి ఒంట్లోకి చేరినా వృద్ధి చెందవు, వ్యాపించవు. కానీ మన రోగనిరోధక వ్యవస్థ ఈ సూక్ష్మక్రిములను పసిగట్టి.. వాటిని ఎదుర్కోవటానికి అవసరమైన యాంటీబాడీలను తయారుచేసుకొని పెట్టుకుంటుంది. చనిపోయిన సూక్ష్మక్రిములతో తయారుచేసేవి విగత (కిల్డ్) టీకాలు. ఇక సూక్ష్మక్రిముల భాగాలతో రూపొందించినవి ఆంశిక (కాంపోనెంట్) టీకాలు. వీటిల్లోని సూక్ష్మక్రిముల భాగాలను, ప్రోటీన్ల వంటి వాటిని శరీరం పసిగట్టి యాంటీబాడీలను తయారుచేసుకుంటుంది. ఇవి మన శరీరంలో జీవితాంతం ఉంటాయి. మున్ముందు మళ్లీ ఎప్పుడైనా అవే సూక్ష్మక్రిములు దాడిచేస్తే ఇవి పెద్దఎత్తున ఉత్పత్తయ్యి సూక్ష్మక్రిముల పని పడతాయి. మన రోగనిరోధక వ్యవస్థలో టి కణాలు, బి కణాలు ఉంటాయి. టి కణాలను జ్ఞాపక కణాలని అనుకోవచ్చు. ఇవి ఆయా సూక్ష్మక్రిములను ఎప్పటికీ మరచిపోవు. అలాంటి క్రిములు ఒంట్లో ఎప్పుడు ప్రవేశించినా వెంటనే గుర్తుపట్టి యాంటీబాడీల ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఇక బి కణాలేమో అవసరమైనప్పుడు యాంటీబాడీలను తయారుచేస్తాయి.

టీకాల విషయంలో ఎప్పుడైనా సురక్షితకే తొలి ప్రాధాన్యం. మంచి ఆరోగ్యంతో ఉన్న పిల్లలకు టీకా ఇస్తున్నామంటే దాంతో ఎలాంటి హాని కలగకుండా ఉండటం ముఖ్యం. అందుకే టీకాలను రూపొందించినపుడు ముందుగా జంతువుల మీద ప్రయోగించి అవి సురక్షితమా? కాదా? ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయి? అనేది తెలుసుకుంటారు. అనంతరం మనుషుల మీద ప్రయోగించి చూస్తారు. అవి సురక్షితంగా, బాగా పనిచేస్తున్నాయని తేలితేనే పిల్లలకు ఇచ్చి పరీక్షిస్తారు. ఇలా నాలుగైదు ప్రయోగ పరీక్షలు చేసి.. అన్నింట్లోనూ మంచి ఫలితం కనబడితే ఎక్కువమంది పిల్లలకు ఇచ్చి చూస్తారు. అప్పుడు కూడా ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా పని చేస్తున్నట్టు తేలితేనే అందరికీ ఇవ్వటానికి అనుమతిస్తారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి గోరుచిక్కుడు

చిక్కుడు కాయల్లో చాలా రకాలు ఉన్నాయి. అందులో గోరుచిక్కుళ్లకు ఆరోగ్యపరంగా ప్రత్యేక స్థానం ఉంది. దీనిని ఇంగ్లీష్ లో ఫింగర్ బీన్స్ అంటారు. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.గోరుచిక్కుళ్లు ఆరోగ్యంతో పాటు, చర్మాన్ని కూడా కాపాడుతాయి. వీటిని తరచూ ఆహారంలో తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.గోరు చిక్కుళ్లలో పీచు అధికంగా ఉండడంతో ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను అదుపు చేస్తుంది.గోరు చిక్కుళ్లలో జింక్, కాపర్ కంటెంట్ ఉండడంతో ఇవి చర్మ సంబంధిత వ్యాధులను నివారిస్తాయి.గోరు చిక్కుడులో క్యాలరీలు చాలా తక్కువ మోతాదులో ఉంటాయి కాబట్టి బరువు పెరిగే అవకాశం ఉండదు.ఇందులో విటమిన్లు, కార్బొహైడ్రేట్లు అధికంగా ఉన్నాయి. గోరుచిక్కుడు గర్భిణీలకు ఉత్తమమైన ఆహారం. కడుపులో పిండం ఎదుగుదలకు ఎంతో ఉపకరిస్తుంది.చర్మంపై వచ్చే మచ్చలు, డార్క్ సర్కిల్స్ ను తొలగించడానికి గోరుచిక్కుడు ఎంతో ఉపయోగపడుతుంది.గోరుచిక్కుడులో ఉన్న ప్రొటీన్స్ చిన్నారుల ఎదుగుదలకు ఎంతో సహాయ పడుతుంది.స్కిన్ టోన్ ను కాపాడుకోవాలంటే గోరుచిక్కుడును తరచూ తినాలని వైద్యులు చెబుతున్నారు. సన్ బర్న్ లేదా సూర్య రశ్మి వల్ల వచ్చే సమస్యలను నివారించడంలో గోరుచిక్కుడు ఎంతో మేలు చేస్తుంది.

# సౌందర్యానికి కలబంద


చర్మసౌందర్యానికి ఉపయోగపడే ఎన్నో మంచి గుణాలున్నాయి. ఇందులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమలూ, మచ్చలూ, చర్మం పొడిబారడం, దద్దుర్లు రావడం వంటి సమస్యల్ని దూరం చేస్తాయి. కలబంద గుజ్జుకు కొన్ని చుక్కల నిమ్మరసం చేర్చి ముఖానికి రాయాలి. పావు గంట తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే ముఖంపై పేరుకుపోయిన మురికి తొలగిపోతుంది.- కలబంద ఆకుల్ని నీళ్లలో వేసి కొన్ని నిమిషాల పాటు మరిగించాలి. తరవాత ఈ ఆకుల్ని మెత్తని పేస్ట్‌లా చేసి కొన్ని చుక్కల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి ఇరవై నిమిషాల తర్వాత నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తే ముఖంపై పేరుకున్న జిడ్డు తొలగిపోయి, ముఖం తాజాగా మారుతుంది. - చెంచా కలబంద గుజ్జుకి, అరచెంచా చొప్పున కీరదోస రసం, పెరుగూ, కొన్ని చుక్కల గులాబీ నీళ్లూ కలిపి ముఖానికి రాయాలి. పావుగంట తర్వాత చన్నీళ్లతో కడిగేస్తే ముఖం అందంగా మారుతుంది. చర్మ సంబంధిత సమస్యలూ రాకుండా ఉంటాయి.- రెండు చెంచాల కలబంద గుజ్జుకి, చెంచా కీరదోస తురుమూ, ఓట్స్ కలపాలి. ఈ మిశ్రమాన్ని వేళ్లతో తీసుకుని ముఖంపై వలయాకారంగా ఐదు నిమిషాల పాటు రుద్దాలి. పది నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే ముఖంపై పేరుకుపోయిన మృతకణాలు తొలగిపోతాయి.

# సినిమా

## అటకెక్కిన అల్లు అర్జున్, అట్లీ ప్రాజెక్ట్?



'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా అవతరించాడు టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఈ సినిమాతో బన్నీ దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నాడు. ఇక ఈ సినిమాకు నేషనల్ అవార్డు రావడంతో ఇప్పుడు బన్నీ సినిమాలకు మాములు డిమాండ్ లేదు. ఒక్క టాలీవుడ్ మాత్రమే కాదు అన్ని ఇండస్ట్రీలలో అల్లు అర్జున్ సినిమా వస్తుందంటే ఎక్కడలేని అంచనాలు క్రియేట్ అవుతున్నాయి. అయితే అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప' సీక్వెల్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుండగా.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈ సినిమా అనంతరం 'జవాన్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ దర్శకుడు అట్లీతో అల్లు అర్జున్ మూవీ చేయనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయినట్లు తెలుస్తుంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయబోతున్నట్లు టాక్ నడిచిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా కోసం దర్శకుడు అట్లీ ఏకంగా రూ.80 కోట్లు డిమాండ్ చేశాడని తెలుస్తుంది. దీంతో అంత మొత్తం ఇవ్వలేని మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తుంది.




## రవితేజ 'మిస్టర్ బచ్చన్' నుంచి ఫస్ట్ గ్లింప్స్ అప్‌డేట్

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌కు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. రీసెంట్‌గా చిత్ర దర్శకుడు హరీశ్ శంకర్ మూవీ నుంచి షో రీల్ విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ షో రీల్ విడుదల చేసే తేదీతో పాటు టైంను ప్రకటించారు. ఈ షో రీల్‌ను జూన్ 17 సాయంత్రం 4.06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి నితిన్?



టాలీవుడ్ యువ నటుడు నితిన్ మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు సమాచారం. అగ్ర హీరోలు మహేష్‌బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్, రవితేజ బాటలోనే నితిన్ కూడా మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ కుర్ర హీరో ఏషియన్ సంస్థతో కలిసి సినిమాస్ అనే మల్టీప్లెక్స్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. నితిన్‌కు ఇంతకుముందే సితార థియేటర్ ఉన్న విషయం తెలిసిందే. తెలంగాణ సంగారెడ్డిలో ఉన్న ఈ థియేటర్ ప్రస్తుతం రేనోవేషన్‌లో ఉంది. అయితే ఇదే థియేటర్‌ను ఏషియన్ సంస్థతో కలిసి సరికొత్త హంగులతో మల్టీప్లెక్స్ నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ థియేటర్‌కు ఏషియన్ నితిన్ సితార అని పేరు పెట్టినట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే సంగారెడ్డి చుట్టుపక్కల ప్రజలకు మల్టీప్లెక్స్ అందుబాటులోకి రానుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ మల్టీప్లెక్స్ థియేటర్ బిజినెస్‌లోకి ఇంతకుముందు మహేష్‌బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్‌లు ఎంట్రీ ఇచ్చారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఏషియన్ సంస్థతో కలిసి మల్టీప్లెక్స్ కట్టి బాగా సక్సెస్ అయ్యారు. ఇక మహేష్ తర్వాత రౌడి హీరో విజయ్ దేవరకొండ మహబూబ్ నగర్‌లో సినిమాస్ అనే పేరుతో మల్టీప్లెక్స్ స్థాపించి సక్సెస్ అయ్యాడు. వీరిద్దరి తరువాత అల్లు అర్జున్ కూడా సినిమాస్ అని హైదరాబాద్ అమీర్‌పేట్‌లో మల్టీప్లెక్స్ ప్రారంభించాడు. తాజాగా సినిమాస్ ప్రారభించి నేటికి సంవత్సరం పూర్తి చేసుకుంది.



## వెన్నెల కిషోర్ 'ఓ మంచి ఘోస్ట్' ట్రైలర్ రిలీజ్

రీసెంట్‌గా చారి 111 అంటూ స్పై జానర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ ఇప్పుడు హారర్ థ్రిల్లర్‌తో రాబోతున్నాడు. వెన్నెల కిషోర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఓఎమ్‌జీ ఓ మంచి గోస్ట్ అనేది ట్యాగ్ లైన్. నందితా శ్వేతా హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో షకలక శంకర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. శంకర్ మార్తాండ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డాక్టర్ అబినికా ఇనాబతుని నిర్మిస్తుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు టీజర్ విడుదల చేయగా విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాను జూన్ 21, 2024న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక విడుదలకు ఇంకా 5 రోజులే ఉండడంతో తాజాగా ట్రైలర్‌ను వదిలారు మేకర్స్

# 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్‌కి ఆ అవకాశం

**ఢిల్లీ:** గడిచిన 10 ఏళ్లలో ఎన్డీఏ కూటమికి తిరుగులేని మెజారిటీ ఉండటంతో లోక్ సభలో ప్రతిపక్షాల బలం నామమాత్రంగానే ఉండింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ 2014, 2019 ఎన్నికల్లో చతికిలపడి దిగువసభలో ప్రతిపక్ష నాయకుడి పాత్రకు దూరమైంది. ఈ మధ్యే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీ 10 శాతం కంటే ఎక్కువగా లోక్ సభ సభ్యులను గెలిపించుకుంది. దీంతో 10 ఏళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీకి లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు ఉండనున్నాడు. 2014 నుంచి ఈ పదవి ఖాళీగా ఉండగా, ఈసారి కాంగ్రెస్‌కు సరిపడా సీట్లు వచ్చాయి. గత పదేళ్లలో కాంగ్రెస్ ఎంపీల సంఖ్య మొత్తం లోక్‌సభ సభ్యులలో 10 శాతం కంటే తక్కువగా ఉండింది. ప్రతిపక్ష స్థానం ఖాళీ కావడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా దేశంలో ఎనిమిది సార్లు ఇలాగే జరిగింది.



**మొదటిసారి..**

మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో ప్రతిపక్షాలకు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం రాలేదు. మొదటి, రెండు, మూడో లోక్‌సభలో ఈ పదవి ఖాళీగా ఉండేది. నాలుగో లోక్‌సభలో తొలిసారిగా రామ్ సుభాగ్ ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఐదు, ఏడు, ఎనిమిదో లోక్‌సభలో కూడా ఈ పదవి ఖాళీగా ఉంది. 2014 -16వ లోక్‌సభ ఎన్నికల్లోనూ, 2019లో జరిగిన 17వ లోక్‌సభలోనూ ప్రతిపక్షాలు ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకోలేకపోయాయి. 18వ లోక్‌సభలో తొలిసారిగా నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష నేతను నియమించే అవకాశం విపక్షాలకు దక్కింది. లోక్‌సభలో మొత్తం ఎనిమిది సార్లు ప్రతిపక్ష నాయకుడి పదవి ఖాళీగా ఉంది.

**కాంగ్రెస్‌కు మంచి అవకాశం**

2024 లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 240 సీట్లు గెలుచుకుంది. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 292 లోక్‌సభ స్థానాలతో సంపూర్ణ మెజారిటీని పొందింది. కాంగ్రెస్ 99 స్థానాలను గెలుచుకుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు మాత్రమే సాధించగలిగింది. అయితే ఈసారి ప్రతిపక్ష నాయకుడిని ఎన్నుకునేంత సీట్లు రావడంతో కాంగ్రెస్ పార్టీ వర్గాలు సంతోషంగా ఉన్నాయి.

ప్రతిపక్ష నాయకుడి పదవి కేబినెట్ మంత్రితో సమానంగా ఉంటుంది.

కేంద్ర మంత్రితో సమానంగా జీతం, అలవెన్సులు, ఇతర సౌకర్యాలను పొందుతారు.

వసతి, డ్రైవర్‌తో కూడిన కారును అందిస్తారు.

ప్రతిపక్ష నాయకుడికి కూడా సిబ్బంది ఉంటారు.

ప్రతిపక్ష నాయకుడు పబ్లిక్ అకౌంట్స్, పబ్లిక్ అండర్‌టేకింగ్స్, ఎస్టిమేట్స్ వంటి ముఖ్యమైన కమిటీలలో సభ్యుడిగా ఉంటాడు. అనేక జాయింట్ పార్లమెంటరీ కమిటీలలో సభ్యుడిగానూ ఉంటాడు.

సీబీఐ, ఎన్‌హెచ్‌ఆర్‌సీ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ అధిపతులను నియమించే సెలక్షన్ కమిటీలలో ప్రతిపక్ష నాయకుడిని సభ్యుడిగా చేస్తారు.

పార్లమెంట్‌లో ప్రభుత్వ విధానాలను విమర్శించే స్వేచ్ఛ ప్రతిపక్ష నేతకు ఉంటుంది.

# ప్రయాణికుడికి చుక్కలు చూపించిన ఎయిర్ ఇండియా

బస్సు ప్రయాణం, రైలు ప్రయాణమన్న తర్వాత ఎప్పుడో అప్పుడు, ఎక్కడో అక్కడ, ఎవరో ఒక్కరికి అసౌకర్యం కలుగుతుంటుంది. రూ.10లు, రూ. 100లు చెల్లించి టికెట్ కొనుగోలు చేస్తారు. కాబట్టి ఆ యా ప్రయాణికులు సర్దుకు పోతుంటారు. కానీ అదే రూ.5 లక్షలు పెట్టి టికెట్ కొనుగోలు చేసి విమాన ప్రయాణం.. అదీకూడా బిజినెస్ క్లాస్ విమానంలో యాణికుడికి'పదనిసలు'తప్పలేదంటే.. అతడు ఎంత వేదనకు గురై ఉంటాడు. ఎయిర్ ఇండియా బిజినెస్ క్లాస్ విమానంలో తన ప్రయాణంలో కలిగిన చేదు అనుభవాన్ని బాధితుడు వినీత్ కే. తన ఎక్స్ ఖాతా వేదికగా పంచుకున్నాడు. తాజాగా దేశ రాజధాని న్యూఢిల్లీ నుంచి న్యూయార్క్ ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే.. 25 నిమిషాల ఆలస్యంగా విమానం టేక్ ఆఫ్ అయింది. ఇక విమానంలో సీట్ శుభ్రంగా లేదు.. బాగా మాసి పోయి ఉంది. అలాగే సీట్లకు ఉండే కవర్లు సైతం అపరిశుభ్రంగా ఉన్నాయి. నిద్రకు ఉపక్రమించే క్రమంలో సీటు వెనక్కి నెట్టితే వెళ్ల లేదు. ఇక విమాన సిబ్బంది తనకు సరఫరా చేసిన ఆహారం సైతం చెత్తగా ఉంది. మరోవైపు విమానంలో టీవీ సైతం పని చేయకపోవడం మరో విశేషం. తన లగేజీకి ఉన్న ట్యాగ్ ఊడిపోయింది. అంతేకాదు తన సూట్ కేసు హ్యాండిల్ సైతం పగిలిపోయింది, లగేజీ జిప్ ఆచూకీ లేకుండా పోయింది. దీంతో సదరు విమాన ప్రయాణంలో తనకు కలిగిన కష్టాలకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా వివేక్ కే పంచుకున్నాడు. అయితే తాను తరచు న్యూయార్క్, లండన్, షికాగో ప్రయాణిస్తూ ఉంటానన్నారు. ఆ క్రమంలో ఎమిరెట్ సంస్థకు చెందిన విమానాల్లో ఎక్కువగా ప్రయాణం సాగిస్తూ ఉంటానని గుర్తు చేసుకున్నారు. అయితే తాజాగా ఎయిర్ ఇండియా బిజినెస్ క్లాస్ విమానంలో ప్రయాణం చేయాలనుకున్నానని తెలిపారు. అదీకూడా న్యూఢిల్లీ నుంచి న్యూయార్క్‌కు నేరుగా ఈ సర్వీస్ ఉండడంతో.. ఈ ఎయిర్ ఇండియా సర్వీస్‌ను ఎంచుకున్నట్లు చెప్పారు. ఇక నిన్న ఈ విమాన ప్రయాణం తనకో పీడకల అని వివేక్ కే. అభివర్ణించారు. ఇక వివేక్ కే. ఎక్స్ వేదికగా స్పందించిన ఘటనపై ఎయిర్ ఇండియా సంస్థ ఎక్స్ వేదికగా స్పందించింది. ఆ కొద్ది సేపటికే దానిని ఆ సంస్థ తన ఖాతా నుంచి తొలగించింది. మరోవైపు వివేక్ కే తన విమాన ప్రయాణంలో కలిగిన కష్టాలపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. న్యూఢిల్లీ నుంచి సింగపూర్ వెళ్లే క్రమంలో ఎయిర్ ఇండియా విమానంలో ఇదే తరహా అనుభవం గతంలో తనకు ఎదురైందని కామెంట్ చేశాడు.




# ఢిల్లీలో నీటి సంక్షోభం..

దేశ రాజధాని ఢిల్లీలో నీటి కొరతపై రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఓ వైపు నీటి సమస్యపై జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా.. సమస్యలపై బీజేపీ నిరసనలను తీవ్రతరం చేసింది. ఆదివారం ఛతర్‌పూర్ ఢిల్లీ జల్ బోర్డు కార్యాలయాన్ని బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. దీంతో జల్‌బోర్డు వద్ద నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. దేశ రాజధానిలో నీటి సంక్షోభంపై బీజేపీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోర్డు వద్దకు ఆ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి నిరసన తెలిపారు. ఈ క్రమంలో కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీలో నీటి సంక్షోభంపై బీజేపీ కార్యకర్తలు జల్ బోర్డు వద్ద ఖాళీ కుండలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆప్ ప్రభుత్వ తీరు పట్ల వారు మండిపడుతున్నారు.




జల్ బోర్డు వద్దకు బీజేపీ కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఓ దశలో బీజేపీ కార్యకర్తలు జల్ బోర్డు కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. కుండలు విసరడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. దీనిపై బీజేపీ నేత రమేశ్ బిధూరీ స్పందిస్తూ... ప్రజల్లో ఆగ్రహం నెలకొన్నప్పుడు వారు ఏమైనా చేస్తారని వ్యాఖ్యానించారు. జల్ బోర్డు ప్రభుత్వ ఆస్తి మాత్రమే కాదు... ప్రజల ఆస్తి కూడా... ప్రజా ఆస్తులను ధ్వంసం చేయొద్దు అని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బీజేపీ నిరసనలపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా పైపులను ధ్వంసం చేసింది ఎవరు? ఎవరి కుట్ర ఇది? అంటూ బీజేపీపై మండిపడ్డారు. కుండలు విసరడంతో బోర్డులోని ఫర్నీచర్, కంప్యూటర్లు ధ్వంసమయ్యాయి. మరో వైపు ద్వారకలో నీటి వివాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. ద్వారక జిల్లా పాంత్రంలో సాధారణ కుళాయి నీళాయి వద్ద నీరు పట్టుకునే విషయంలో వివాదం చోటు చేసుకోగా.. ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని ఇందిరాగాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు రెండు కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో ఈశాన్య ఢిల్లీకి చెందిన బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ ఢిల్లీలో నీటి కొరతపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'మట్కా-ఫోడ్' నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నీటి ఎద్దడి నెలకొంటుందని.. మంత్రి అతిషి ఎవరిని మోసం చేస్తున్నారన్నారు. పైప్‌లైన్ మార్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'వారంతా సోమరిపోతులు.. వారికి ఎలాంటి వ్యూహం లేదు. ఉద్దేశం లేదు. ఖజానాను దోచుకోవడమే వారికి కావాలి' అని బీజేపీ నేత రమేశ్ బిధూరి విమర్శించారు. ఇది అవినీతి ప్రభుత్వమని.. అవినీతి నుంచి తమను తాము రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ జల్ బోర్డులో ఎలాంటి ఆడిట్ జరుగలేదని.. రూ.70వేలకోట్ల నష్టంలో ఉందన్నారు. ఈ ప్రభుత్వం నుంచి విముక్తి పొందాలని డిమాండ్ చేశామన్నారు. ఛతర్‌పూర్‌లోని ఢిల్లీ జల్ బోర్డు కార్యాలయంలో జరిగిన విధ్వంసంపై ఆయన మాట్లాడుతూ.. ఇది సహజమేనని.. ప్రజలు కోపంగా ఉంటే.. ఏదైనా చేయగలరని.. ప్రజలను నియంత్రించిన కార్యకర్తలకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమలు...




**న్యూఢిల్లీ:** మూడు కొత్త క్రిమినల్ చట్టాలు 'భారతీయ న్యాయ్ సంహిత', 'భారతీయ సురక్షా సంహిత', 'భారతీయ సాక్ష్య అభినయం' ఈ ఏడాది జూలై 1 నుంచి అమల్లోకి రానున్నట్టు కేంద్ర న్యాయ శాఖ సహాయమంత్రి (స్వతంత్ర హోదా) అర్జున్ మేఘ్వాల్ ఆదివారంనాడు తెలిపారు. ఐపీసీ, సీఆర్‌పీసీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లలో మార్పు జరిగిందని, తగిన సంప్రదింపుల ప్రక్రియ, లా కమిషన్ నివేదిక ఆధారంగా మూడు చట్టాల్లోనూ మార్పులు చేశామని చెప్పారు. మూడు చట్టాలు కొత్త పేర్లతో అమల్లోకి వస్తాయని, ఈ చట్టాలకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోనూ తగిన శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇందుకు అసవరమైన శిక్షణను బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ అందిస్తుందని చెప్పారు. జ్యుడిషియల్ అకాడమీలు, నేషనల్ లా యూనివర్శిటీలకు సైతం శిక్షణ ఉంటుందని, దేశంలో క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసేందుకు ఈ మూడు కొత్త చట్టాలు కీలకమని మంత్రి మేఘ్వాల్ తెలిపారు. కాగా, భారతీయ నాగరిక్ సురక్ష సింహత కింద నేరాల తీవ్రతను బట్టి పోలీసు కస్టడీని 15 రోజుల నుంచి 90 రోజులకు పొడిగించనున్నారు. భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు (ఐపీసీలో 511 సెక్షన్లకు బదులుగా) ఉంటారు. బిల్లులో కొత్తగా 20 నేరాలను కూడా చేర్చారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 532 సెక్షన్లు (సీఆర్‌పీసీలోని 484 సెక్షన్ల స్థానే) ఉంటాయి. 177 ప్రొవిజన్లను బిల్లులో మార్పు చేశారు. 9 కొత్త సెక్షన్లు, 39 సబ్ సెక్షన్లు చేర్చారు. భారతీయ సాక్ష్య అభియాన్‌లో 14 సెక్షన్లను మార్చడం, తొలగించడం జరిగింది. ఇందులో 170 ప్రొవిజన్లు (ఒరిజనల్ ప్రొవిజన్లు 167) ఉండగా, 24 ప్రొవిజన్లను మార్చారు. రెండు కొత్త ప్రొవిజన్లు, ఆరు సబ్ ప్రొవిజన్లు చేర్చగా, ఆరు ప్రొవిజన్లను బిల్లు నుంచి తొలగించారు. ముఖ్యమంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా కట్టుదిట్టమైన మార్పులను కొత్త చట్టాల్లో తీసుకువచ్చారు.

## ఎన్‌టీఏలో ప్రక్షాళన అవసరం



నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు నిర్ధారణ అయితే బాధ్యులైన ఎన్‌టీఏ అధికారులను ఉపేక్షించేది లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. నీట్ పరీక్షల విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్, పరీక్షల నిర్వహణలో అధికారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్టు తేలితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. సుప్రీంకోర్టు సూచనలకు అనుగుణంగా 1563 మంది అభ్యర్థులకు తిరిగి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రెండు చోట్ల అక్రమాలు జరిగాయని గుర్తించామని, ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ఎన్‌టీఏ ఉన్నతాధికారులు ఎవరైనా దోషులుగా తేలితే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోకతప్పదని తేల్చిచెప్పారు. ఎన్‌టీఏలో ప్రక్షాళన అవసరమని, ఈ దిశగా చర్యలు చేపడతామని, తప్పులు చేసినవారు చర్యల నుంచి తప్పించుకోలేని విధంగా కార్యాచరణకు దిగుతామని వెల్లడించారు. నీట్ యూజీ 2024లో గ్రేస్ మార్కులు పొందిన విద్యార్థుల ముందు రెండు మార్గాలున్నాయని, ఈనెల 23న మళ్లీ పరీక్ష రాసి జూన్ 30 నాటికి నూతన స్కోర్ పొందడం లేదా గ్రేస్ మార్కులు లేకుండా గతంలో సాధించిన స్కోర్‌ను ఆమోదించాలని స్పష్టం చేశారు. ఇక నీట్ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజ్‌కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు.

## కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ ఎలా అనుమతించారు : పృథ్వీరాజ్ చవాన్



ముంబై ఈవీఎం వివాదం పెను దుమారం రేపుతోంది. ఈ ఉదంతంపై మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ పలు సందేహాలు వ్యక్తం చేశారు. జూన్ 4న ముంబైలోని ఓ పోలింగ్ కేంద్రంలో లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ సమయంలో వివాదంపై జూన్ 14న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఈ విషయంలో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌ను ఎవరు అనుమతించారని, ఆ ఫోన్‌ను ఎందుకు వినియోగించారని ప్రశ్నించారు. ఓటీపీని జనరేట్ చేసి ఆ ఓటీపీతో ఈవీఎంలను తెరిచారని అన్నారు. ఇలాంటి ఎన్నో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయని పేర్కొన్నారు. అసలు ఈ వ్యవహారంపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీని వెల్లడించడం లేదని, ఎఫ్ఐఆర్ విషయంలో గోప్యత పాటిస్తున్నారని మహారాష్ట్ర మాజీ సీఎం పేర్కొన్నారు. కాగా, ఈ వివాదంపై ముంబై సబర్బన్ రిటర్నింగ్ అధికారి వందన సూర్యవంశీ వివరణ ఇచ్చారు. ఈవీఎంను తెరిచేందుకు ఎలాంటి ఓటీపీ అవసరం లేదని స్పష్టం చేశారు. అత్యాధునిక సాంకేతిక ఫీచర్లతో ఈవీఎం తయారవుతుందని, అందులో కమ్యూనికేషన్ డివైజ్ ఉండదని చెప్పారు. ఈవీఎంల్లో సాంకేతికంగా ఎలాంటి లోటుపాట్లు ఉండవని, దీన్ని ఓపెన్ చేసేందుకు ఓటీపీ అవసరం లేదని ఆమె చెప్పుకొచ్చారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net